
# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 6 ❖ April 2022



# We congratulate

# TANA

## on it's

## Successful completion of

## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-29 Issue-6
April 2022

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: బావిగట్టు
చిత్రకారుడు: దామెర్ల రామారావు




ఆరోగ్యవంతమైన అమ్మాయి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు 14

TANA & AAPI Blood Drive 32



తానా ప్రపంచ రంగస్థల దినోత్సవం 18





ఆధునిక ఆంధ్ర చిత్రకళకు ఆద్యుడు దామెర్ల 32



TANA Rocky Mountains Volleyball 30

TANA Cricket Championship 30






తానా పుస్తక మహోద్యమంకు అనూహ్య స్పందన 21

## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
విద్యార్థులకు లాప్‌టాప్‌ల బహూకరణ ... 16

వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
సితార-2 ... 34
కథ - సెకెండ్ ఛాన్స్
మృణాళిని ... 46
ముకుంద రామారావు కవితలు ... 51
2022... 'మూడు'లోకి వచ్చిన వ్యాపారం!
- శ్రీ అట్లూరి & జలపతి ... 52



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులందరికీ ఉగాది, శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు!

ప్రపంచంలో ఏ జాతివారికైనా సంస్కృతి ఒక గొడుగు అనుకుంటే, దానిపైన పంచ వర్ణ అలంకరణే కళలు. నిజానికి కళలే ఒక జాతి సామాజిక నడవడిని ప్రతిబింబిస్తాయి. అవి సంగీత నాట్యాలు కావచ్చు, శిల్పకళ లేదా చిత్రలేఖనం కావచ్చు. ఇప్పటికీ అజంతా, ఎల్లోరా గుహలు పరికిస్తే ఆ కాలంనాటి అలంకరణలూ, కట్టూ పరికించగలం.

ఒక దృశ్యం వెయ్యి మాటల పెట్టు. అందుకే అనాదిగా చిత్రలేఖనం అనేక సంస్కృతులకి గొప్ప వాహిక.

మనం తెలుగుదనం అని చెప్పుకునే ఆచారాలూ, అలవాట్లూ పక్కన పెడితే, తెలుగువారి ప్రాభావం అనేక కళల్లో విస్తరించింది. ఒక అన్నమయ్య, ఒక త్యాగయ్య, ఒక సిద్ధేంద్రయోగి, ఒక వడ్డాది పాపయ్య, ఒక బాపూ ఇవే మనందరి నోటా పలికే పేర్లు.

కానీ, వందేళ్ళ క్రితమే రవివర్మకి దీటుగా తైలవర్ణ చిత్రాలు గీసిన దామెర్ల రామారావు గురించి ఎంతమందికి తెలుసు? వేళ్ళ మీద లెక్క పెట్టచ్చు.

రాజమండ్రిలో ఒక చిన్న ఆర్ట్ గ్యాలరీలో ఆయన చిత్రాలు చాలా ఉన్నాయి.

ఈ ఏడు దామెర్ల 125వ జయంతి సందర్భంగా ఈ సంచికలో దామెర్ల గురించి వ్యాసం, ఆయన చిత్రాలతోపాటు ప్రచురిస్తున్నాం. అది చదివితే ఆయన గొప్పదనం తెలుస్తుంది. మనం ఎంతమంది గొప్ప వ్యక్తుల్ని కాలంలోకి బలవంతంగా నెట్టేసామో అర్థమవుతుంది.

మన కళాకారుల్ని పరిరక్షించుకుంటే మన సంస్కృతికి ఊపిరి అందిస్తున్నట్లే.

మన కళలే మన సంస్కృతి!

మన సంస్కృతే మన చిరునామా!!

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యవర్గానికీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు!

మనమందరమూ కోవిడ్ బారి నుండి బయటపడి మామూలు జీవితంలోకి అడుగు పెట్టే సూచనలు ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

అయినా మనకి మనం తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా వుంది.

గత నెలరోజులుగా తానా ఎన్నో సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తోంది.

ముఖ్యంగా సురేష్ కాకర్ల నాయకత్వంలో **Run for Tana Team Square** విజయవంతంగా జరిగింది. వందమందికి పైగా పాల్గొన్న ఆ కార్యక్రమంలో నేను కూడా చేయి కలపడం ఒక గొప్ప అనుభవం. ఈ కార్యక్రమం ద్వారా తానా టీమ్ స్క్వేర్‌కి నిధులు సమకూర్చాము.

గత నెలలో మహిళా దినోత్సవం **(Womens Day)** కార్యక్రమం సెయింట్ లూయిస్, చికాగో నగరల్లో విజయవంతంగా నిర్వహించాము.

# President's Message

ఇవే కాకుండా **Blood Donation program, Tax planning webinar, Immigration webinar** - కార్యక్రమాలు ఘనంగా జరిపాము.

అమెరికాలో ఉన్న తెలుగువారు వ్యవసాయం చేయడం, వాటి పద్ధతిల మీద ఒక కార్యక్రమం జరిగింది.

వచ్చే నెలలో **Mothers Day** సందర్భంగా- 'అమ్మా-నాన్న సంబరాలు' నిర్వహించాలని తలపెట్టాము.

అమెరికాలోని కాలేజీ విద్యార్థుల కోసం – **How to win College Scholarship** అనే కార్యక్రమం చేసాము. దానికి విశేష స్పందన లభించింది.

తానా లీడర్‌షిప్ వారు నిర్వహించిన 'ఉద్యోగ అవకాశాల సోధన' కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది.

ఇహ క్రీడల వరకూ వస్తే- తానా వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్, ముఖ్యంగా 'తానా క్రికెట్ కప్' అనేక నగరాల్లో 18 regionsలో ప్రారంభించాము. దీనిలో అనేకమంది యువత పాల్గొన్నారు.

తానా క్రికెట్ కప్ ఫైనల్స్ డల్లాస్ నగరంలో ఘనంగా నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నాము.

ఇంకా పుస్తక మహోద్యమం కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. తెలుగు తేజం, తెలుగు భాషాపటిమ పోటీలు త్వరలో నిర్వహిస్తాము.

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*




**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

FIA HOME FOODS

we love food






Ugadi is the festival of love and togetherness celebrating families and our culture and farmers. Enjoy the day to the fullest by ordering the festive traditional food from our explicit menu.

**WWW. FIAHOMEFOODS.COM**

Wishing all our **FIA FAMILIES A VERY HAPPY UGADI!**

On This Special Occasion we are are Offering 10 Percent Discount

USE OUR COUPON CODE

# FIAUGADI10

TO AVAIL 10% DISCOUNT

VALID FOR 2 DAYS AFTER TANA PATRIKA PUBLISHING)

FROM : FIA

# Healthy Girl - Healthy Future

## ఆరోగ్యవంతమైన అమ్మాయి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఫౌండేషన్ మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'ఆరోగ్యవంతమైన అమ్మాయి, ఆరోగ్యవంతమైన అమ్మ' అనే నానుడి స్ఫూర్తిగా 9 నుండి 18 సంవత్సరాల వయసున్న గ్రామీణ ఆడపిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, తద్వారా ఆరోగ్య వంతమైన భవిష్యత్తుకి భరోసా ఇవ్వడం అనే ఉద్దేశంతో 'హెల్దీ గర్ల్ హెల్దీ ఫ్యూచర్' అనే ఈ కొత్త ప్రోగ్రాంని రూపొందించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న గ్రామీణ ఆడపిల్లల కోసం మొట్ట మొదటిసారిగా కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు స్కాలర్స్ కాన్వెంట్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 250 మంది విద్యార్థినులు హాజరైన ఈ కార్యక్రమానికి దాత ప్రియాంక వల్లేపల్లి.

ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ తేజస్వి గ్రామీణ ప్రాంతాల ఆడపిల్లలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, వాటిని నివారించటం పట్ల అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం చెక్ చేసి విటమిన్స్, కాల్షియమ్ టాబ్లెట్స్, శానిటరీ పాడ్స్ పంపిణీ చేసారు. రక్తహీనతను అధిగమించే ఆహార డైట్ వివరాలు తెలియచెప్పారు.













చెరుకూరి చాముండేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్లలు 9 నుంచి 14 సంవత్సరముల మధ్య HPV వాక్సిన్ 6 నెలల వ్యవధిలో రెండు డోసులు తీసుకోవటం వల్ల అధికశాతం మహిళలలో వచ్చే సెర్వికల్ కాన్సర్‌ను నివారించవచ్చు అని చెప్పారు. టీచర్స్ కూడా విద్యార్థినులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉంటే బాగుంటుంది అన్నారు.




ఈ నూతన ప్రాజెక్ట్‌కి సమన్వయ కర్తలుగా తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, తానా నార్త్ సెంట్రల్ ప్రాంతీయ కార్యదర్శి సాయి బొల్లినేని, పద్మజ బెవర వ్యవహరించారు. తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ, తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, స్వచ్ఛ నాగాయలంక సేవా సభ్యులు ఈ ప్రోగ్రాం విజయవంతం అవ్వటానికి తమ సహాయ సహకారాలను అందించారు.

# తానా ఆదరణ

## విద్యార్థులకు లాప్‌టాప్‌ల బహూకరణ




అనంతపూర్‌కి చెందిన విద్యార్ధిని రోషిని విజ్ఞప్తికి స్పందించి ఫిలడెల్ఫియకి చెందిన రవి పొట్లూరి లాప్‌టాప్‌ను గౌస్ మెయుద్దీన్ (Ex Library Chairman) ద్వారా అందచేసారు. ఈ సందర్భంగా రోషిని మాట్లాడుతూ ఈ సహాయం చేసిన దాత రవి పొట్లూరి, తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ వెంకటరమణ, ట్రస్టీ మరియు ఆదరణ సమన్వయ కర్త రవి సామినేనిలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

నిజామబాద్‌కి చెందిన విద్యార్థి నున్నావత్ కార్తీక్ విజ్ఞప్తికి స్పందించికి చెందిన పిట్స్‌బర్గ్‌కి చెందిన శ్రీ అట్లూరి, ఫిలడెల్ఫియాకి చెందిన రవి పొట్లూరి లాప్‌టాప్‌ను అందచేసారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఈ సహాయం చేసిన దాత రవి పొట్లూరి, శ్రీ అట్లూరి, తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, ట్రస్టీ మరియు ఆదరణ సమన్వయకర్త రవి సామినేనిలకు కృతజ్ఞతలు తెలియచేసారు.



ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



## Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair


# తానా 'ప్రపంచ రంగస్థల దినోత్సవం' విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో 'నెలనెలా తెలుగు వెలుగు' (ప్రతి నెల ఆఖరి ఆదివారం) కార్యక్రమ పరంపరలో భాగంగా మార్చి 27న ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 33వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం 'పద్యనాటక సాహితీ వైభవం-రంగస్థల కళాకారుల గానమాధుర్యం' చాలా రసవత్తరంగా సాగింది.

తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి సదస్సును ప్రారంభించి, మన తెలుగుభాష, సాహిత్యం, కళలను పరిరక్షిస్తూ, పరివ్యాప్తం చేయ డానికి దశాబ్దాల చరిత్ర గల్గిన తానా సంస్థ ఎల్లప్పుడూ కంకణబద్ధమై ఉన్నదంటూ ప్రపంచ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సమా వేశంలో పాల్గొంటున్న కళాకారులందరుకూ హార్దిక స్వాగతం పలికారు.

"ఒకప్పుడు ఎంతో వైభవంగా విరాజిల్లిన మన రంగస్థల వేదికలు మసకబారుతున్న వేళ తానా ప్రపంచ సాహిత్యవేదిక సారధ్యంలో అంతర్జాతీయ అంతర్జాల సమావేశం జరుపుకోవడం ముదావహం, యిది కళాకారులకు ఎంతో ప్రోత్సాహం కల్గిస్తుంది," అని తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల క్రితమే ఆనాటి సామాజిక రుగ్మతలను, దురాచారాలను ఎండ గడుతూ సామాజిక శ్రేయస్సును కాంక్షించి విలువైన సాహిత్యాన్ని సృష్టించిన రచయితలను గుర్తుచేసుకో వాల్సిన సమయం యిది అన్నారు. అలాంటి రచయిత లలో ముందు వరసలో ఉండే చింతామణి లాంటి అనేక నాటకాలు రాసిన ప్రముఖ నాటకకర్త కాళ్లకూరి నారాయణరావు; శ్రీకృష్ణ తులాభారం పద్యనాటక రచయిత ముత్తరాజు సుబ్బారావు, పాండవోద్యోగ విజయాలు లాంటి వందలాది సంస్కృత, తెలుగు గ్రంథాలు, నాటకాలు రచించిన అవధాన జంట కవులు తిరుపతి వేంకటకవులు, సత్యహరిశ్చంద్ర నాటక రచయిత, ఎన్నో సినిమాలకు కథ, మాటలు, పాటలు రాయడమేగాక పలు సినిమాలలో నటించిన బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, గయోపాఖ్యానము లాంటి గొప్ప నాటకాన్ని రచించిన కవి, నాటకకర్త, సంఘ






సంస్కర్త, పాత్రికేయుడు చిలకమర్తి లక్ష్మీనరసింహం గార్ల జీవనయానం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రతి కళాకారుడు ఆయా నాటక ప్రదర్శనల ముందు ఆయా రచయితలను గుర్తు చేసుకుని నాటకాన్ని ప్రారంభించే సంప్రదాయం నెలకొల్పడం అవసరం అని అదే ఆ రచయితలకర్పించే ఘన నివాళి అన్నారు.

గౌరవ అతిథిగా హాజరైన విశేషానుభవం గడించిన కళాకారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎన్.టి.ఆర్ పురస్కార గ్రహీత శ్రీ గరికపాటి సుబ్బ నరసింహశాస్త్రి మాధవపెద్ది వెంకట్రామయ్య, బందా కనకలింగేశ్వర రావు, అద్దంకి శ్రీరామమూర్తి, పీసపాటి నరసింహశాస్త్రి లాంటి విశిష్ఠ రంగస్థల కళాకారుల సరసన నటించగల్గడం తన అదృష్టం అంటూ తన 88 ఏళ్ల వయస్సులో కూడా పదును తగ్గని వాచకం, ఉత్సాహంతో పలు పౌరాణిక పద్యాలను శ్రావ్యంగా ఆలపించి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని గావించారు.

ఈ కార్యక్రమంలో ఈ క్రింది విశిష్ఠ రంగస్థల కళాకారులు పాల్గొని కొన్ని నాటకాలలోని పద్యాలను మధురంగా ఆలపించి వీనులవిందు చేశారు.

పద్మశ్రీ పురస్కార గ్రహీత యడ్ల గోపాలరావు (శ్రీకాకుళం) 'హరిశ్చంద్ర-నక్షత్రకుడు'; గుమ్మడి గోపాలకృష్ణ (హైదరాబాద్) 'శ్రీకృష్ణ రాయబారం' 'చెల్లియో చెల్లకో' మరియు 'జెండాపై కపిరాజు'; జూనియర్ దుబ్బు వెంకట సుబ్బారావు (వేటపాలెం) 'హరిశ్చంద్ర కాటిసీను'; చిలువేరు శాంతయ్య (మధిర) 'చింతామణి -భవానీ శంకరుడు'; గుంటి రత్నశ్రీ (కడప) 'చింతామణి-చింతామణి'; షణ్ముఖి జయ విజయకుమార్ రాజు (తణుకు) 'శ్రీకృష్ణ తులాభారం-నారదుడు'; బడే శ్రీరాములు నాయుడు (పార్వతీపురం) 'గయోపాఖ్యానము-అర్జునుడు'; కొప్పర మంగాదేవి (పార్వతీపురం) 'హరిశ్చంద్ర వారణాసి'; పలగాని ఫణిశంకర్ గౌడ్ (విజయవాడ) 'చింతామణి - బిల్వమంగళుడు'; తెలుగు కృష్ణ (మహబూబ్‌నగర్) 'శ్రీకృష్ణ రాయబారం-పడకసీను'; కోట వనజకుమారి (అనంతపురం) 'శ్రీకృష్ణ తులాభారం-సత్యభామ'; ఆరాధ్యుల నాగరాజు (తెనాలి) 'గయోపాఖ్యానము -శ్రీకృష్ణుడు'; నిమ్మగడ్డ సుగ్రీవుడు (నెల్లూరు) 'శ్రీరామాంజనేయ యుద్ధం-శ్రీ రాముడు'.

డా. ప్రసాద్ తోటకూర తన సమాపనా సందేశంలో పాల్గొన్న కళాకారులకు, కార్యక్రమాలను సదా ప్రచారం చేస్తున్న ప్రసార మాధ్యమాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చింతామణి నాటక ప్రదర్శనను నిషేదించడం సబబు గాదని, దానివల్ల ఎంతోమంది కళాకారులు తమ జీవనభృతిని కోల్పోతున్నారని, ప్రభుత్వం నిషేధం పై పునరాలోచించాలని, అలాగే అసభ్యతకు తావు లేని, కలుషితంగాని ప్రదర్శనలు ఇవ్వవలసిన భాధ్యత కళాకారులపై ఉందన్నారు.

పూర్తి కార్యక్రమాన్ని క్రింది లంకెలో వీక్షించవచ్చు.

https://youtu.be/eCKGVeE92EA

# డాలస్ తానా పుస్తక మహోద్యమంకు అనూహ్య స్పందన!

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో 'పుస్తక మహోద్యమం' కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ప్రవాస భారతీయులు, పిల్లలు అధిక సంఖ్యలో ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొని సభను జయప్రదం చేశారు. స్వాతి కృష్ణమూర్తి, వారి శిష్యబృందం 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ...' ఆలపించిన ప్రార్థనా గీతంతో సభను ప్రారంభించారు.

ముందుగా కౌన్సిల్ ఎట్ లార్జ్ ప్రతినిధి లోకేష్ నాయుడు, సభను ప్రారంభించి అందరికి తానా పుస్తక మహోద్యమానికి స్వాగతం పలికి, తెలుగుభాష, పుస్తకాల విశిష్ఠత గురించి తెలియజేశారు. తానా చేస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించి, రాబోయే కాలంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, తానా కార్యవర్గ బృందం సారధ్యంలో మరిన్ని మంచి మంచి కార్యక్రమలను మీముందుకు తీసుకు వస్తామని, తానా కార్యక్రమాలలో అందరూ పాల్గొన వలసిందిగా కోరారు. ప్రముఖ రచయిత, సాహితీవేత్త డా. బీరం సుందరరావు, ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి గౌరవ అతిధులుగా పాల్గొన్న ఈ సభకు తానా పూర్వాధ్యక్షులు,తానా ప్రపంచ సాహిత్యవేదిక







నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర అధ్యక్షత వహించారు. తానా పాఠశాల ఛైర్మన్ నాగరాజు నలజుల డా. బీరంగారిని, తానా తెలుగుభాషా పరివ్యాప్తి కమిటి ఛైర్మన్ చినసత్యం వీర్నపు అత్తలూరి విజయలక్ష్మి గారిని సభకు పరిచయం చేశారు.

డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ పుస్తకాలను కొని బహుమతులుగా ఇచ్చే సంప్రదాయాన్ని ప్రోత్సహించడం, ముఖ్యంగా పిల్లలకు చిన్నప్పటి నుండే పుస్తక పఠనం పై ఆసక్తి గల్గడానికి వారికి మంచి పుస్తకాలను పరిచయం చెయ్యాలని, 'పాతికవేల పుస్తకాలు పాఠకుల చేతుల్లోకి' అనే నినాదంతో ప్రారంభించిన ఈ అక్షర యజ్ఞానికి విశేష స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

టెక్సాస్ రాష్ట్రంలో తెలుగుభాష మాట్లాడేవారి సంఖ్య నానాటికి పెరుగుతుందని రాష్ట్ర అభివృద్ధికి వారి సహాయం మరువలేనిదని కొనియాడుతూ టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ ఉగాది పర్వదినం (ఏప్రిల్ 02) 'తెలుగు భాష మరియు వారసత్వ దినం'గా ప్రకటించినందుకు డా. తోటకూర ప్రసాద్




గవర్నర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తానా పాఠశాల ఛైర్మన్ నాగరాజు నలజుల మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు సులభతరంలో తెలుగు నేర్చుకునే విధంగా పాఠ్యాంశాలను రూపొందించామని, డా. అరుణ జ్యోతి, వెంకట్ తాడిబోయిన లాంటి ఉపాధ్యాయులు కూడా పిల్లలకు అర్థమయ్యే రీతిలో తెలుగు నేర్పిస్తున్నారు అన్నారు. ఇప్పటికే అమెరికా అంతటా, విదేశాలలో కూడా తానా పాఠశాలలో వేల సంఖలో పిల్లలు చేరి తెలుగు నేర్చుకుంటున్నారు అన్నారు.

తానా తెలుగు పరివ్యాప్తి కమిటీ చైర్మన్ చిన సత్యం వీర్నపు మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలతో ఇంట్లో తెలుగులో మాట్లాడాలని, పిల్లల భాషాపటిమ పెంచడం కోసం వినూత్నంగా వివిధ భాగాలలో 'తెలుగుతేజం పోటీలు' త్వరలో నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానించారు.

సిరికోన సాహిత్యసంస్థ వారిచే పురస్కారం పొందిన చారిత్రాత్మక నవల 'ఉపాసన' ప్రతులను సుబ్రమణ్యం జొన్నలగడ్డ గౌరవ అతిథులకు, మిత్రులకు బహుమతులుగా అందజేశారు.

చంద్రహాస్ మద్దుకూరి పుస్తక మహోద్యపు ప్రాముఖ్యాన్ని వివరించి, అనంత్ మల్లవరపు, రమణ జువ్వాదిలు ఒకరికి ఒకరు పుస్తకాలను బహుమతులుగా అందించుకున్నారు.

అత్తలూరి విజయలక్ష్మి మట్లాడుతూ, తానా వారు ప్రవాసంలో చేస్తున్న 'పుస్తక మహోద్యమం'ను పుస్తకాల పండుగ అని కొనియాడారు. ప్రస్తుత






సమాజంలో బుక్ కల్చర్ పోయి, లుక్ కల్చర్ పెరిగింది అన్నారు. పుస్తకాలు ఇచ్చి పుచ్చుకోవడం మరియు చదవడం శుభసూచకం అని, పాతికవేల పుస్తకాలు పాఠకులకు అందిచడం ముదావహమని అన్నారు. ఉభయ రాష్ట్రాలలోని వారికంటే ప్రవాసంలో వున్నవారే ఎక్కువగా తెలుగు భాషాభివృద్ధికి కృషిచేస్తున్నారు అని మెచ్చుకున్నారు.

డా. బీరం సుందరరావు ముందుగా అందరికి శుభకృత్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి, వారి గురువుగారైన నాగభైరవ కొటేశ్వరరావుగారిని గుర్తు చేసుకున్నారు. మన నిత్యజీవితంలో ఒక ప్రశ్న వేసుకోవాలి, అది ఏంటంటే సినిమా ఎందుకు చూడాలి, సెల్ఫోన్ ఎందుకు వాడాలి అని ప్రశ్నించుకుంటే, మనం పుస్తకం చదవడం కూడా అంతకంటే ప్రధానం అని తల్లిదండ్రులు గుర్తించాలని తెలియజేశారు.

దృశ్యం అంటే చూసి ఆనందించేదని, శ్రావ్యం అంటే విని ఆనందించేదని, ఈ రెండింటి కలయికే పుస్తక పఠనం అని అన్నారు. పుస్తకం అనుభవాల సంపుటి, జ్ఞానసంపుటి అని, తలిదండ్రులు పిల్లలకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచాలని విజ్ఞప్తి చేశారు.

మురళీ వెన్నం, డా. తోటకూర ప్రసాద్, శ్రీకాంత్





పోలవరపు, లోకేష్ నాయుడు, నాగరాజు నలజుల, చినసత్యం వీర్నపు, లెనిన్ వీర మరియు తానా బృంద సభ్యులు గౌరవ అతిథులను పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వందలాదిమంది పిల్లలకు తానా బృంద సభ్యులు బాల సాహిత్యం పుస్తకాలను, పెద్దలకు ఉపయోగపడే అనేక పుస్తకాలను బహుమతులుగా అందించారు.

డా. ప్రసాద్ తానా కళాశాలకు పునాది వేశారు అని, వారి ఆలోచన వల్ల ఎందరో ప్రవాసంలో వున్న నృత్య కళాకారులకు ఆ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేసి, 'లాస్య సుధ డ్యాన్స్ అకాడెమి' అధినేత్రి డా. సుధ కలవగుంట, డా. ప్రసాద్ తోటకూరను ఘనంగా సత్కరించారు.

లోకేష్‌నాయుడు, మురళీ వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, డా. సుధా కలవగుంట, డా. ఊరిమిండి నరసింహారెడ్డి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, స్వర్ణ అట్లూరి, రాజేశ్వరి ఉదయగిరి, భాస్కర్ రాయవరం, డా. భానుమతి ఇవటూరి, లక్ష్మి పాలేటి, ఉమా మహేశ్వరరావు పార్నపల్లి (టాంటెక్స్ అధ్యక్షులు), వెంకట్ ములుకుట్ల, పరమేష్ దేవినేని, సాంబయ్య దొడ్డ, వెంకట ప్రమోద్, కళ్యాణి తాడిమేటి, వీర లెనిన్, లెనిన్ వేముల, డా. అరుణజ్యోతి, వెంకట్ తాడిబోయిన మొదలైన పలువురు పురప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తానా పుస్తక మహోద్యపు దాతలకు, మైత్రి రెస్టారెంట్ అధినేతకు, వివిధ ప్రసార మాధ్యమాలకు, కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు చినసత్యం వీర్నపు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# TANA and AAPI Joined Hands for Blood Drive

Telugu Literary and Cultural Association 'TLCA' of New York, Telugu Association of North America 'TANA', and American Association of Physicians of Indian Origin 'AAPI' Queens & Long Island chapter joined hands together for a community blood drive on Saturday, March 5th. This event took place at the local New York Blood Center, a nonprofit blood bank established in 1964. The biggest benefit of blood donation is that it saves many lives.

Lot of people joined this great initiative and donated blood. It is a successful and well executed community event. Dianne Robinson, New York Blood Center director, appreciated the organizations effort to help the community in need. Uday Kumar Dommaraju, Nehru Kotaru, and Kiran Reddy Parvathala from TLCA and Sumanth Ramsetti, Dilip Musunuru from TANA, and few AAPI committee members were seen at the event.












ఉత్తర అమెరికా
తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Hot Dog
$1.25
AAPI
American
Physicians
Queens and
Est:1977
www.tana.org


Fresh Frozen
BUFFALO WILD WINGS
BURGER VILLAGE
BLAZE PIZZA
PANERA BREAD
EATERY
SAVORY
ARCADE
KARAOKE
Thank you from all of us.
New York Blood Center

# TANA Rocky Mountains Volleyball

**70+ players...**
**8 Volleyball Teams!!**

**Final Place - Team Spikers**
**Runners Up - Team Oo Antava**

TANA Rocky mountains region conducted TANA Rocky Mountains Volleyball Tournament in Parker, Colorado. Total of 8 teams have battled in this tournament to win our TANA Rocky Mountains Volleyball Cup.

Congratulations to Team Spikers for winning our TANA Rocky Mountains Volleyball Tournament Cup.

Sai Naveen Lingam and his team efforts for initiating and setting up this tournament. The following for making this event a success-

***Event Organizers:*** Tarakaram Kondaveeti, Prashant Pydi, Praveen Pachava, Vijay Vegesna, Nag Mandava and Sai.

***Match Referees:*** Sandeep Anand, Abhi, Vaasan, Rajesh, Surendra, Sushant, Babu Maganti and Rajesh.

We thankful for our sponsors who helped us in making this event a success-

Eficens Systems (Krishna Gutta)
















DBA MNEEDDY REALTY LLC
(Narsimha R Mudupu)
Denver Desi Realty
(Sreenath Rayalla)
Bawarchi Restaurant

We would like to thank you TANA President Anjaiah Chowdary Lavu always being supportive of Sporting events. We also would like to thank our Rocky Mountain Region RC - Sarit Kommineni and local TANA leadership team for the support.

TANA looking forward to interact with our community to bring everyone closer and as always we are counting on your support to keep this new era to come up with more dynamic programs.






**Be a member of India's most lavish club,**
**Also earn assured rentals from day one to 10 years.**

TS RERA No. P02400003653

Presenting the world's tallest serviced suites Tower, Hyderabad One. Standing tall with 47 floors, the tower will house world class 1928 fully furnished suites with 397 Sft & 546 Sft sizes to suit multiple requirements. It also will house an extravagant 3 Level Club, exclusive only to suite owners or residents.

SENSATION INFRACON PRIVATE LIMITED
8-2-616/1, 4th Floor, Saha Building, Road No. 11,
Near Hotel Minerva Grand, Banjara Hills,
Hyderabad, Telangana - 500034
+919949911000 / +919849066666

# TANA Cricket Championship

## CHARLOTTE

Charlotte get your cricketing skills ready TANA Cricket Championship is coming to your city!!!

TANA Cricket Championship is about to kick off in Charlotte (TANA Appalachian Region). Charlotte team is getting ready to host and kick off our first ever TANA Cricket Championships in Charlotte. Total of 16 teams will have the opportunity to battle on April 23-25 & April 30 – May 1 weekend in Robert Smith Park (1604 Little Rock Rd, Charlotte, NC – 28214).

We encourage all the Charlotte cricket players to act fast and register your teams by reaching out to Naga or any contact in flyer. Total number of teams that can participate are 16 Teams with a maximum of 15 players per team. There is a $250 registration fee for each team. All the cricket matches will be played with Hard Tennis balls which will be tapped in color.




Following are the awards for the final teams -

***Final Winner will be awarded with $1500***

***Runners up will be awarded with $750***

***Deadline to register your team - April 08, 2022!!***

Hurry up!!!!

The winning team from our Charlotte tournament will have an opportunity to compete in a regional level tournament called - TANA Appalachian Cricket Championship. A winner in the regional level will have a chance to win more CASH awards and a Golden opportunity to participate in our Final national level – TANA Cricket Championship to compete for the National title and big cash awards.

I would like to thank our TANA Appalachian regional coordinator Nagamalleswara Panchumarthi and his team Sreedhar Pelluru, Venky Adusumilli, Lakshmipathy Julapalli and @Ashvin Yadlapalli for volunteering to kicking off this mega tournament in their City and Region.

Information regarding other city's and TANA regions please reach out to your Local TANA regional coordinators, Shashank Yarlagadda, Raj Yarlagadda.



# OHIO VALLEY REGION




Cricket Fever in Ohio Valley Region!! TANA Cricket Championship-2022 is coming to your city near you!!

Ohio Valley Region team is getting ready to host our TANA Cricket Championship. Get your teams ready to be part of this first ever national level tournament. Following are the cities and contacts:

***Cleveland - Saleem Sheik (203-524-7034)***
***Columbus - Venu Chava (703-462-4450)***
***Cincinnati/Dayton - Srinivas M (513-307-5245)***

Final winning team from each city will have an opportunity to compete in a regional level tournament called - TANA Ohio Valley Region Cricket Championship (Win more Cash prizes). Final winning team from the regional level will have a Golden opportunity to participate in our first ever national level cup – TANA Cricket Championship to compete for the National title.

Yes there will be CASH prizes for the winning teams in each city! Details will be out soon on the cash prizes. We encourage all the cricket lovers to act fast and register your teams by reaching out to the contacts on the flyer. All the cricket matches will be played with a Hard Tennis ball which will be taped in white color.

I would like to thank our TANA Ohio Valley regional coordinator Ravi Chandra Vadlamudi and his team @Venu Chava, @Saleem Sheik, @Srinivas M and Local TANA leadership team for bringing this mega tournament to your City and Region.

Information regarding other city's and TANA regions please reach out to your Local TANA regional coordinators, Shashank Yarlagadda, Raj Yarlagadda, Rajesh CV, Venkat Bomma, Lokesh Naidu, Srinivasa Kukatla, Ashok Babu Kolla, Ravi Samineni, @Ravi Potla, @Venu Chava, Johnny Nimmalapudi, Sateesh Kommana.



*దామెర్ల రామారావు 125వ జయంతి సందర్భంగా*



## ఆధునిక ఆంధ్ర చిత్రకళకు ఆద్యుడు


# దామెర్ల రామారావు

ఇక్కడ మీరు చూస్తున్న ఈ వర్ణప్రపంచానికి దాదాపు వందేళ్ల చరిత్ర ఉంది. 1920-25 మధ్యకాలంలో వేసిన చిత్రాలివి. ఇలాంటివి దాదాపు రెండు వందల చిత్రాలు ఇప్పటికీ రాజమండ్రిలో ఆర్ట్ గ్యాలరీలో చూడవచ్చు. ఈ చిత్రాలు వేసింది ఆంధ్రదేశంలో ఆధునిక చిత్రకళకు ఆద్యుడైన దామెర్ల రామారావు. 1887 మార్చి 8న రాజమండ్రిలో పుట్టిన వీరు 1921 నుంచి చిత్రరచన ప్రారంభించి, అతిపిన్న వయసులో 1925, ఫిబ్రవరి 6న మరణించారు. తెలుగు చిత్రకళా చరిత్రలో ఆయనది ప్రత్యేక స్థానం. రాజమండ్రి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆస్వాల్డ్ కూల్డ్రే సహకారంతో బొంబాయి జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చిత్రకళను అభ్యసించి, 1922లోనే ఆంధ్రసొసైటీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్‌ను నెలకొల్పి చిత్రకారులకు ఆయనే ఒక కేంద్రంగా భాసిల్లారు.

కలకత్తా వెళ్లి అవనీంద్ర టాగూర్, నందలాల్ బోసుల వద్ద కళాతత్వాన్ని అభ్యసించారు. 1924లో ఇంగ్లండ్‌లోని వెంబ్లీలో చిత్రకళా ప్రదర్శనలో వీరి చిత్రాలు ప్రదర్శింపబడి ప్రశంసలు అందుకున్నాయి.


మోడల్ డ్రాయింగ్ వేయడంలో ఈయనది ఒక నూతన పంథా. స్త్రీగాని, పురుషుడుగాని తనను ఆకర్షించే భంగిమలో కనిపిస్తే చాలు వెంటనే స్కెచ్ గీసుకొనేవారు. వాటిని తన సమూహ దృశ్య చిత్రాల్లో ఇమిడ్చి రంగులు వేసేవారు. ప్రబంధ నాయికల సౌకుమార్యాన్ని, సౌందర్యాన్ని అద్వితీయంగా చిత్రించారు. కొన్ని నగ్నచిత్రాలు కూడా రచించారు. ఈ చిత్రాల శైలి, వర్ణ సంవిధానంలో అనేక కొత్త పుంతలు తొక్కారు. వీరి భార్య సత్యవాణి చాలా చిత్రాలకు మోడల్ అని ప్రతీతి. సిద్ధార్థ రాగోదయం అనే వర్ణ చిత్రం అజంతా శైలిలో మనల్ని ఆకట్టుకొంటుంది.














తెలుగువారు గర్వించదగ్గ వీరి కళా వార సత్వాన్ని అడివి బాపిరాజు, చామకూర భాష్యకార్లు, మాధవపెద్ది గోఖలే, వి.వి. భగీరథి, మొక్కపాటి కృష్ణమూర్తి, కౌతా రామమోహనశాస్త్రి వంటివారు కొనసాగించారు.

*తెలుగునాడి మాసపత్రిక, ఏప్రిల్-మే 2006*






2

సితార




మూర్ఛొచ్చి ఆవిడ మీద కూలిపోవాల్సినోడ్ని అప్పుడే వచ్చిన నాగేశ్వర్రావుగారి లాస్ట్ అబ్బాయి రాజా జబ్బ నా చేతికి దొరకడంతో అది పట్టుకుని కొంచెం నిలదొక్కుకోగలిగాను.

ఈలోగా వచ్చిన ప్రమీలగారు, "ఈ సినిమాకి డైరెక్టరు విశ్వనాధ్‌గారు కాదండి ఇతనే. ఆ మధ్య మంచుపల్లకీ అన్న సినిమా తీశారు," అన్నారు.

"ఔనా! ఐతే విశ్వనాధ్‌గారు కాదా? ఆయననుకుని చాలా సంబరపడొచ్చామే!!!"

"కాదండి...ఈయనే... ఈయనే," అని రాజా అనేటప్పటికి అక్కడేసున్న గాడ్రేజ్ కుర్చీలో కూలబడ్డ ఆ భానుప్రియ అదోలాగయిపోయి, కాసేపయ్యాకా లేచెళ్లిపోతుంటే మరీ సిన్మాలో చేస్తదోలేదో అన్న అనుమానం వచ్చేసింది నాకు. జరిగింది తెల్సిన జయలక్ష్మిగారు, "మనింటి పక్కనుంచి రోజూ ఓ తెలుగమ్మాయి కాలేజీకి వెళ్తుంది. నెల్లూరంట వాళ్లది. ఆర్టిస్టు, మన ఎస్పీ బాలుగారి ఫ్రెండయిన సురేష్‌గారి చెల్లెలంట," అన్నారు.

"ఆఁ ఆఁ నేనూ చూశాను. బాగుంటది. పేరు సబిత," అన్నారు ప్రమీలగారు.

"మా సినిమాలో హీరోయినుగా చేస్తదా అని అడిగినందుకు సంబరపడ్డారుగానీ పెళ్లి చేసేస్తారంట ఆ అమ్మాయికి," అన్నారు జయలక్ష్మిగారు.

అంతా విన్న నేను, "నా చిన్నప్పుడు కళారాణి, చంద్రికారాణి అన్న అమ్మాయిల మర్డర్లు గురించి పేపర్లో వచ్చేది. మైపాడు హత్యకేసులు అనేవారు."

"ఆఁ ఆఁ నెల్లూరు నించొచ్చే జమీన్ రైతు పత్రికలో రెండేళ్లపాటొచ్చినియ్యా న్యూస్‌లు." అన్నారు నాగేశ్వర్రావుగారు. "ఆ చనిపోయిన అమ్మాయిల అన్నయ్యే ఈ సురేష్‌గారు," అంటుండగా, "ఈ సినిమాలో మా అమ్మాయి చేస్తది," అని భానుప్రియ తల్లి ఫోను.

నన్ను దగ్గరికి పిల్చిన నాగేశ్వర్రావుగారు, "ఆ భానుప్రియ అంతకుముందో తెలుగు సినిమాలో కామెడీ వేషమేసింది అన్న న్యూస్ బయటికి రానియ్యకూడదు మనం," అన్నారు.

*

ఈ సినిమాకి సినిమాటోగ్రాఫర్ ఎమ్వీ రఘు, ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి. మెయిన్ లొకేషనైన ఆ కోట ఎక్కడ దొరుకుతుందా? అనేసి వెతుకులాటలో ఉన్న నాకు వెంకటగిరి గుర్తుకొచ్చింది. అసలు నే రాసిన మహల్లో కోకిలలో కొన్ని మెయిన్ చాప్టర్లు

సత్యం థియేటర్స్ వెనకున్న వెంకటగిరి రాజావారి బోర్న్‌హౌస్ కవతలున్న నిష్టలశాస్త్రి రూమ్‌లో రాసేను. ఆ టైములో పరిచయమైన చిన్నరాజా సాయికృష్ణ యాచేంద్రగారు పరిచయమే నాకు. దాంతో వారిని కలిసి నేను, "వెంకటగిరి వెళ్ళి మీ కోటలో షూట్ చేసుకోడానికి అనుమతిస్తారా?" అన్నాను.

చాలా మెత్తగా నవ్వినాయన, "వెళ్ళి చూసుకుని, బాగుంటే చేసుకోండి," అన్నారు. దాంతో ఆవేళ తెల్లవారుఝామున ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి, రఘు, నేనూ కారులో బయలుదేరేం ఆ వెంకటగిరికి.

చాలాసేపు ఆమాటా ఈమాటా మాటాడిన తరణి 1967లో రిలీజ్ అయిన 'జాక్వియస్ టటి' అనే గొప్ప కామెడీ యాక్టర్ తాలూకు 'ప్లే టైమ్' గురించి మాటాడతా అక్కడ్నించి నెదర్‌లాండ్స్‌లో పుట్టిన వరల్డ్ ఫేమస్ ఆర్టిస్ట్ విన్సెంట్ వేంగో గురించి చాలా గొప్పగా మాట్లాడ్తుంటే అడ్డొచ్చిన రఘు, "వేంగో అనే ఫిల్మ్ కూడా ఉందిగదా అతనిమీద?" అన్నాడు.

"ఔను. అతనో ఎల్లో కనిపెట్టాడు. దాని పేరు వేంగో ఎల్లో," అన్నాడు తరణి.

అద్దాలు దించిన కారులోంచి బయటికి చూస్తున్న తరణి టాపిక్, ఫ్రాంక్ కాప్రా డైరెక్షన్‌తోపాటు ప్రొడ్యూస్ చేసిన ఇట్స్ వండర్‌ఫుల్ లైఫ్ మీదికెళ్ళింది.

"నేను దాని మేకింగ్ ఫిల్మ్ చూశాను," అన్నాడు రఘు. అందులో చేసిన జేమ్స్ స్టీవార్ట్, డోనారీడ్ పెర్ఫార్మెన్స్ గురించి వాళ్ళు మాటాడుకుంటుండగా వెంకటగిరి వచ్చేసింది. కోట లోపల పాతకాలంనాటి సరంజామాతో చాలా రిచ్‌గా ఉందికాని, సీలింగ్ చాలా కిందకుంది. హాలు పర్లేదుగానీ, గదులు చాలా చిన్నవి. సగానికి పైగా కథ కోటలోనే తియ్యాలి కాబట్టి కుదరదిక్కడ. అదే వాళ్ళకి చెపితే, "మేమూ అదే అనుకుంటున్నాం," అన్నారు.

సాయిక్రిష్ణ యాచేంద్రగారి అన్నయ్యగారికి క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఊరికి చివరున్న ఒక బిల్డింగ్ వెనక క్రికెట్ పిచ్ చాలా బాగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారని తెలీడంతో, "ఎలాగా వచ్చాంగదా దాన్ని కూడా చూసిపోదాం," అనుకుంటా బయల్దేరాం అక్కడికి. ఆ పిచ్ ఉండే ప్లేస్ తాలూకు ఎంట్రీ, కోట లాగ బాగుంది.

డోర్ తెరుచుకుని లోపలికెళ్తే ఒక పిచ్ తప్ప ఇంకేం లేదు. ముందున్న ఉడెన్ స్పైరల్ స్టైర్‌కేస్ మీంచి పైకెక్కితే నాలుగుపక్కలా బురుజులు.

కుకుకూ పాటలో కొన్ని షాట్స్ ఇక్కడ తియ్యొచ్చు అనిపించి రఘుకి చెప్పాకా, నాతోపాటు తెచ్చుకున్న మినీ టేప్‌రికార్డర్లో కుకుకూ పాట వింటుంటే దాంట్లో ఒక షాట్ అనిపించి రఘుకి చెప్పేను.

"దీనికి రౌండ్ ట్రాలీ కావాలి గదా?" అని రఘు అంటే విన్న తరణి డిస్కషన్లోకి దిగి ఎందుకన్నా మంచిదని రౌండ్ ట్రాలీ ఆ బురుజుల మధ్య పట్టేలా కొలతలు తీసుకున్నాడు.

ఈ బిల్డింగ్ బయట సినిమాలో కోట ఎక్స్‌టీరియర్ అనుకుందాం. మరి ఇంటీరియర్ సంగతి?

రాత్రికి తిరిగి మద్రాసెళ్ళిపోయిన మేం పొద్దుట వాహినీ స్టూడియోకెళ్ళేం. లోపల చాలా ఫ్లోర్ల మధ్యున్న నైన్త్ ఫ్లోర్‌లోకెళ్తే ఫుల్ ఫ్లోర్ సెట్ కనిపించింది. *తాయారమ్మ బంగారయ్య* హిందీ వెర్షన్‌కోసం విజయా ప్రొడక్షన్స్‌వాళ్ళేసిన సెట్టంట అది. ఆ షూట్ అయ్యాకా అలా వుంచేశారంట దాన్ని.

ఆ ఫ్లోరంతా కలతిరుగుతున్న రఘు, "ఇదే ఫ్లోర్లో మాయా మచ్చీంద్ర పోక్‌లోర్ సెట్టుండేది. కెమెరామెన్ బాబూ భాయ్ మిస్త్రీ దగ్గర ఫోకస్ అసిస్టెంట్‌గా చేశాను నేను," అన్నాడు.






"ఏ సంవత్సరం?" అడిగేడు తరణి.

"1975."

సెట్టంతా కలతిరిగిన నాకు నచ్చింది. నా కథా నాయిక కోకిల ఈ లోపల కలతిరుగుతున్న సీన్లు ఊహించుకోగలుగుతున్నాను కాని, చాలా బ్రైట్‌గా ఉంది. అదే తరణికి చెపితే, "చాలా డల్ చేసి ఏంటిక్స్ ఏడ్‌చేస్తే నీక్కావాల్సిన అట్మాస్ఫియర్ వచ్చేస్తుంది," అన్నాడు.

రైట్. ఈ సితార సినిమాలో కోట ఇంటీరియర్ ఈ వాహినీ నైన్త్ ఫ్లోర్, ఎక్స్‌టీరియర్ వెంకటగిరి క్రికెట్ పిచ్ బిల్డింగ్ అని డిసైడయిపోయాక ప్రొడ్యూసర్‌గారికి చెపితే "ఫ్లోర్లో ఆ ఇంటీరియర్ డెకరేషన్‌కి పదిహేను వేలు మించి కుదరదు. ఎందుకంటే మా బడ్జెట్‌లో ఇదిలేదు," అన్నారు.

చాలా డిస్కషన్ పెట్టిన తరణి, చివరికేం మాటాడకుండా పన్లో పడితే అతని దగ్గరకెళ్లిన నేను, "షూట్ ఎప్పట్నుంచి మొదలెట్టొచ్చు తరణీ?" అన్నాను.

"మినిమమ్ వారంరోజులు. ఈలోపు బయట వర్కుంటే చేసుకురండి," అన్నాడు.

అడయార్ బోట్ క్లబ్ దగ్గర తోటలాంటి చాలా పెద్ద ఖాళీస్థలం. దాని మధ్య ఉన్న ఒక భూత్ బంగ్లాకి దూరంగా ఏమాత్రం కండిషన్లో లేని పాతకాలం నాటి ఒక ఇల్లు. అక్కడికెళ్లి, దాని ముందూ వెనకా లోపలా కలతిరిగాక, "గోదావరి ఒడ్డునున్న ఆ వెంకట నారాయణపురం గ్రామంలోకి దిగిన పగటి వేషగాళ్లుండే పాత ఇల్లు ఇదే," అని అనుకున్నాక దాని షూటింగ్ పర్మిషన్ సంపాదించేం.

మొదలైన షూట్ రాత్రీ పగలనక జరుగుతూంది. అన్నీ ఆ పగటివేషగాళ్ల మధ్యలో సీన్లే. సుమన్, సాక్షి, సరోజా, రాళ్లపల్లి, ధమ్మూ మధ్య సీన్లూ, రాత్రి కోకిలని ఊహించుకునే రాజు పొయిటిక్ షాట్లూ... జరుగుతుంది వర్కు. అన్నింటికంటే అమ్మాయిగారిచ్చిన బహుమానం పళ్లెం తన ఎర్రసంచిలో పెట్టుకున్న రాజు, వాళ్ల గుంపులోంచెళ్లిపోయే డ్రామాసీనుకి, ప్రాణం పోసేడు సాక్షిరంగారావు స్వామి.

ఇక్కడ సీన్లు మొత్తం అయిపోయిన మేం సెట్ రెడీ అయ్యిందని తరణి నుంచి కబురొస్తే వాహినీ స్టూడియోకి షిఫ్టయ్యేం.

ఎర్రటి సిల్కుగుడ్డకి జేరేసి ఉన్న వీణ, దాని మెట్లెక్కుతున్న చిలక- అదీ మొట్టమొదటి షాట్.

రెడీ అయ్యి వచ్చిన భానుప్రియని చూసిన రఘు, మేకప్ సరిగా లేదంటూ గొడవచేసి మార్పులు చెపుతా ముఖానికి పసుపురంగు రాయమంటున్నాడు. రోజ్ కలర్ తీసెయ్యమంటున్నాడు.

ఇలాంటివే ఇంకా ఏవేవో చెపుతా మౌల్డ్ చేసుకుంటూ, "ఈ మనిషికి మెల్ల ఉంది దాన్ని ఎవాయిడ్ చెయ్యాలి," అంటుంటే, "మెల్ల ప్రతి మనిషికీ ఉంటదంట కదూ రఘూ?" అన్నాను.

"ఉంటది. ఎక్కువున్నప్పుడే మెల్ల అంటారు. కోపమైనా ఇంకా ఏదైనా అంతేగదా?" అన్నాడు.

ఇతను చెప్పేదలా ఉంచితే ఫొటోజెనిక్ ఫేసున్న ఆ భానుప్రియ రేపు సినిమాలో చాలా అందంగా ఉంటదని చూస్తున్న నాకనిపిస్తుంది.

బహుమానం కోసం రాజు ఇంట్లోకొచ్చే పెద్ద సీను. కొన్నిరోజులు పట్టింది దాన్ని తియ్యడానికి. దాంతోపాటు శరత్‌బాబుకీ, భానుప్రియకీ మధ్య సీన్లు, డ్యాన్సర్ల కాళ్లూ చేతులూ మట్టుకే ఫ్రేమ్‌లో కంపోజ్ చేసి తీస్తున్న ఇళయరాజా చేసిన ఎక్స్‌పెర్‌మెంటల్ సాంగు, దాని తర్వాత మైనా మైనా సాంగు.

ఆవేళ జెమ్ మూవీస్ నించి తీసుకొచ్చిన సెకన్‌కి

72 ఫ్రేములు తిరిగే హైస్పీడు కెమెరాతో శరత్‌బాబు ఆ గుర్రంమీదెక్కి మెట్లు దిగే స్లో మోషన్ షాట్స్ తీస్తుంటే ఎప్పుడో పాతాళభైరవి కాలంనించి పని చేస్తున్న ఆ ముసలి లైట్‌మెన్‌కేమీ అర్థంగావటంలేదు.

ఆ ఫ్లోర్ లోపల డైలాగుల్లేకుండా ముప్పైరెండు రోజుల్నుంచి సీన్స్ తీస్తున్న నా దగ్గరకొచ్చిన నాగేశ్వ ్రావుగారు, "ఇప్పటిదాకా తీసింది ఎడిట్ చేస్తే ఎంత ఫుటేజ్ వస్తుంది?" అన్నారు.

లెక్కేసి చెప్పడం ఏమాత్రం చేతగాని నేను నోటి కొచ్చిందేదో చెప్పాను.

కళ్లు మూసుకుని వేళ్లతో లెక్కలు గట్టి, "ఈ లెక్కన టోటల్ షూటింగ్ డేస్ డెబ్బై రోజులు దాటేలా ఉన్నాయి... ఈ సినిమాకి నేనేసుకున్న బడ్జెట్టు పదిహేను లక్షలు. ఎక్కువైతే ఇంకో లక్ష. దానికి మించి దాటకూడదు. కాని నువ్వు తీస్తున్న ఈ పద్ధతి చూస్తుంటే చాలా అయ్యేలాగుంది," అన్నారు.

ఎగురుతున్న చిలకొచ్చి, చప్పుడు చెయ్యకుండా ఎటో చూస్తూ నిలబడున్న నా భుజమ్మీద వాలింది.

"ఇక్కడకొచ్చి చూస్తుంటే ఆ రఘూ నువ్వు కూడ బలుక్కుంటూ మాకెవరికీ అర్థంగాని షాట్లు ఏవేవో తీసుకుంటూ పోతున్నారు. ఇప్పట్నించీ స్పీడు బాగా పెంచండి మరి," అని వార్నింగులాంటిదిచ్చేక టైమ్ చూసుకుని "అల్లు అరవింద్ ఓసారి కలవాలన్నాడు," అనుకుంటూ వెళ్లిపోయేరా నాగేశ్వర్రావుగారు.

స్పీడు పెంచాలి అంటున్నారు. కానీ ఎలాగ? కొన్ని కొన్ని పొయెటిక్ షాట్స్‌కి చాలా టైము పట్టేస్తుంది. ఇంకో నాలుగు రోజుల తర్వాత ఆ సెట్లో పని పూర్తి చేసేసి బయటికొచ్చాక ప్రింటయ్యి వచ్చిన రషెస్ చూస్తుంటే కొత్త హీరోయిన్ భానుప్రియ చాలా బాగుంది అనిపించింది.

మొత్తం చూడ్డమయ్యాక హబిబుల్లా రోడ్లో సావిత్రిగారింటవతలున్న ఆ నడిగర సంఘం ప్రివ్యూ థియేటర్లోంచి మాతోపాటు బయటికొచ్చిన నాగేశ్వ ్రావుగారు, "బాగుందిగానీ, ఎక్కడా డైలాగులున్నట్టు లేవేంటయ్యా," అంటూ బ్రిస్టల్ సిగరెట్ వెలిగిస్తుంటే ఏదో ఆలోచిస్తావున్న నేను, "ఔను డైలాగులు తక్కువండి. అంతా రేపు ఇళయరాజాగారివ్వబోయే రీ రికార్డింగ్," అన్నాను.

*

కోట బయట సీన్లు తియ్యడానికి వెంకటగిరి వెళ్లిన మేం లాడ్జింగుల సౌకర్యం లేని ఆ వూళ్లోనే రకరకాల ఇళ్లల్లో సర్దుకున్నాం. సినిమా షూటింగ్ మొదటిసారి అవడంవల్ల జనాలే జనాలు. లారీల మీద, ట్రాక్టర్లమీద దిగిపోతున్నారు.

కోట బయట సీన్లు వాహినీ నైన్త్ ఫ్లోర్‌కి మ్యాచ్ చేయడానికి అవస్థలు పడ్డాక ఆ పాతకాలంనాటి కోట టైపు బిల్డింగ్ చూస్తుంటే ఏంటేంటో ఆలోచన్లు నాలో. చిన్నప్పటినుంచీ ఇంతే ఇలాంటి పాతకాలంనాటి కట్టడాలు చూస్తే గతజన్మలో నాకు వీటితో సంబంధం గానీ ఉందా అనే ఫీలింగ్స్.

పాటలతో నిన్ను చీకటి కోటగోడల మధ్య వెతికేను చదివిన గుర్తులు అంటూ పొయెట్రి. రాత్రి షూటయ్యాక పగటివేషగాళ్ల క్యారెక్టర్లేసేవాళ్లందర్ని కార్లో కూరేసి పోనిమ్మన్నారా మేనేజర్లు. వెంకటగిరి ఊరికి చివర్లో ఉన్న ఆ బంగ్లాలోంచి ఆ చీకట్లో పరమ స్పీడుగా వెళ్లిపోతుందా డొక్కు అంబాసిడర్ కారు. ఆ జనాల మధ్యలో కూరుకుపోయి కూర్చున్న సాక్షి రంగా రావు, "బాబూ! కొంచెం నెమ్మదిగా పోనియ్యి కారు," అన్నారు.

వినడంలేదా డ్రైవరు. క్యాసెట్ నొక్కి సౌండు బాగా పెట్టేసేటప్పటికి నెల్లూరు రాధామాధవ్






ధియేటర్స్‌లో ఆ మధ్య రిలీజైన ఖైదీ సినిమాలో 'రగులుతుంది మొగలి పొద' పాటొస్తుంటే దాని వాల్యూమ్ ఇంకా పెంచేసి ఆడుకూడా పాడేస్తూ కారు స్పీడు పెంచేస్తుంటే, "కారాపు," అంటా పెద్దగా అరిచేడు సాక్షి స్వామి.

అదిరిపోయినా కుర్ర డ్రైవరుగాడు ఏంటా అనుకుంటా ఇలా ఆపాడో లేదో దిగిపోయిన సాక్షి స్పీడుగా నడుచుకుంటా వెళ్లిపోతున్నాడా కటిక చీకట్లో.

ఇలాంటి ఇన్సిడెంట్లతో ఆ షూటింగ్ షెడ్యూలు కొంతవరకు మాత్రమే ఆ వెంకటగిరిలో జరిగాకా వెనక్కొచ్చిన మేం మద్రాసు ఎగ్మూర్ మ్యూజియం జేగురురంగు బిల్డింగు ముందు కోర్టు సీన్లు. లాయర్ వేషం వేస్తున్న జె.వి.సోమయాజులుగారు నన్ను పిల్చి సిగరెట్ వెలిగించి ఆనాటి *శంకరాభరణం* కబుర్లు చెపుతుంటే మధ్యలోకొచ్చేవారు ఏడిద నాగేశ్వర్రావుగారు. అసలుకొస్తే వీళ్లిద్దరూ ఒకనాటి నాటకాల ఫ్రెండ్స్. నువ్వంటే నువ్వు, బాగా ఇన్వాల్వయి పోయినపుడు ఏరాలోకి దిగే ఫ్రెండ్‌షిప్.

ఈ సీన్ల షూటయ్యాకా ఆ నాగేశ్వర్రావుగారింటి పక్కనే వున్న మలయాళీ సింగర్ మాధురిగారింట్లో షూట్.

సినిమాలో దేవదాస్ కారెక్టరేసే శుభలేఖ సుధాకర్ అద్దెకుండే ఇల్లు. ఆవేళ మధ్యాహ్నం లంచ్ బ్రేకప్పుడు నాగేశ్వర్రావుగారింట్లోకెళ్లిన నాకు లోపల రంగులేస్తా కర్టెన్లవీ మారుస్తా కనిపించేరు జనాలు.

సోఫాలో కూర్చుని బాలమిత్ర తిరగేస్తున్న ప్రమీల గారి దగ్గరకెళ్లిన నేను, "ఏంటండీ ఇల్లంతా డెకరేషనూ? ఇంట్లో ఎవరిదన్నా పెళ్లా?... ఏదైనా శుభ కార్యం జరగబోతుందా?" అన్నాను.

"శుభకార్యం గాదు సినిమా. మీ షూటింగు కదా?" అన్నారా ప్రమీలగారు.

అసలర్థంగాక, "ఏంటీ?" అన్నాను.

అపుడే తినేసి పడుకోడానికి బెడ్‌రూమ్‌లోకెళుతున్న నాగేశ్వర్రావుగారు ఆగి అక్కడ్నించే, "కోకిల సినిమాయాక్టర్ సితార అయ్యాక మనం చేసే రిచ్ హౌస్ ఇదే," అన్నారు.

షాకైన నేను, "అదేంటండీ నేను చెప్పిన సితార రిచ్ సెట్ ఇలాగుండదే?" అన్నాను.

"నువ్వెలాగన్నా ఊహించుకోగానీ మనం తీసే సితార ఇల్లు ఇదే... మన బడ్జెట్ చెప్పాక కూడా పాయింటిగ్గా తియ్యాలంటా ఏదేదో ఊహించుకుని మాటాడేస్తుంటే ఎలాగయ్యా వంశీ?" అంటా బెడ్‌రూమ్‌లోకెళ్లి తలుపేసుకున్నారు.

అయితే నేను ఊహించుకున్న సితార ఇల్లు మరి లేదా? రకరకాల చిత్రమైన రంగుల్తో ఉన్న ఆ ఇల్లు. చనిపోయిన తన రాజుని గుర్తుచేసే ఆ ఇంటి డెకరేషన్. అసలవేం, ఇంకవేం లేకుండా ప్రొడ్యూసర్ గారింట్లోనే తీసెయ్యాలా?

మనసులో వేసుకున్న ఆ సితార ఇంటిసెట్‌ని తుడిచేసి ఆ తర్వాత కడిగేశాక తర్వాతరోజునుంచీ ఆ ఇంట్లో షూట్. భానుప్రియ, శుభలేఖ సుధాకర్ మధ్య సీన్లు జరుగుతున్నప్పుడు ముందునుంచీ వాళ్లింటికి రావడం అలవాటైన ఎస్పీ శైలజ ఇప్పుడు కూడా వస్తుంటే పరిచయమైన శుభలేఖ సుధాకర్‌తో ఫ్రెండ్

షిప్ చాలా బాగా పెరుగుతుందనుకుంటాను. ఇంక రోజా వచ్చేస్తుందా శైలజగారు. పోనుపోను పాతవాళ్ల మైన మమ్మల్ని పలకరించడం మానేసి సరాసరి ఆ శుభలేఖ సుధాకర్ దగ్గరకెళ్లిపోతుంటే, ఇంగ్లీషులో దంచేస్తా సందడి చేసేస్తున్నాడతను.

మాంబళంలో ఎప్పుడూ జనాల్తో సందడి సందడిగా ఉండే రంగనాథన్ స్ట్రీట్ పక్కనే వున్న రామనాథన్ స్ట్రీట్‌లో ముసలి మార్వాడీ సింధూరీలాల్ గారి ముసలి ఇల్లు.

కొడుకులు హర్యానాలో ఉంటుండటం వల్ల ముసలోళ్లిద్దర్నీ ఈ పాతింట్లో ఉంచేసేరు.

వెళ్లి అడిగితే సినిమా షూటింగ్‌కివ్వం అన్నారు.

నా దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసే టి.ఎమ్. సింగ్‌గారు వాళ్ల దగ్గర కూర్చుని హిందీలో తెగ బతిమాల్తే అప్పుడప్పుడూ హర్యానా నుంచి మాటాడే వాళ్లబ్బాయి నెంబరిచ్చేరు.

హిందీలో అనర్గళంగా అతన్తో మాటాడిన సింగ్‌తో రోజుకింత ఎమౌంట్‌నిస్తే సరే అన్నాడతను.

*

కోర్టులో ఓడిపోయిన శరత్‌బాబు కోటు విప్పితే బయటపడే చిరుగుల చొక్కా సీను ఈ సినిమాలో మంచి సీన్స్‌లో ఒకటి. దాన్ని చాలా ఇష్టంగా ఆఖరి రోజు తీద్దామని మరి మొదలెట్టేను.

రెండు మూడు రోజులయినియ్యి.

హాస్పిటల్‌లో ఉన్న ముత్యాలరావుని కలవడం ఏమాత్రం ఇష్టంలేని శరత్‌బాబుకి ఆ లాయర్ సోమయాజులు నచ్చజెప్పే సీన్ తాలూకు ఆఖరి షాట్ తీసేసి, 'ఇంకీ సెట్లో తియ్యాల్సింది ఆ చిరుగుల చొక్కా బయటపడే సీను. అదొక్కటే ఉంది సెట్లో. రేపంతా కష్టపడి చాలా అద్భుతంగా ఆ డ్రామా సీను తీస్తున్నప్పుడు గురువులు కె.విశ్వనాథ్‌గారు పూనాలి నామీద. ఎంత లేటైనా సరే చాలా గొప్పగా తియ్యాలి,' అనుకుంటా మెట్లు దిగి బయటకొస్తుంటే అప్పుడే అప్పలరెడ్డి కారు దిగిన ఏడిద నాగేశ్వర్రావుగారు "ఈవేళ్టితో ఈ ఇంట్లో సీన్లన్నీ అయిపోయినియ్యి కదా వంశీ?" అన్నారు.

"రేపు రోజంతా తీసే ఆ చిరుగుల చొక్క బయట పడే సీన్‌తో అయిపోతాయండీ," అంటుంటే షాకైపోయి నన్ను చూస్తా, "అది మంచి డ్రామా సీను గదా! దాన్నెందుకు చివరికి మిగిల్చావయ్యా?" అన్నారు.

"చాలా బాగా తీద్దామని ముందే షాట్ డివిజన్ కూడా చేసేసుకున్నాను. రేపు చాలా పొద్దుటే మొదలెట్టి ఎంత రాత్రయినా దాన్ని పూర్తి చేసేస్తాను."

"చేస్తావ్‌లేగానీ ఇక్కడ కొంపలంటుకున్నాయి."

"ఏవయిందండీ?"

"ఈ ఇల్లు అపార్ట్‌మెంట్స్ కట్టడానికి చాలా పెద్ద బిల్డర్‌తో ఎగ్రిమెంట్ చేసేసుకున్నారంట వాళ్ల బ్బాయిలు. ఎల్లుండి శంఖుస్థాపన ముహూర్తంగాబట్టి ఈ అర్థరాత్రినుంచే దీన్ని పడగొట్టడం మొదలెట్టేస్తారంట," అని ఏడిద నాగేశ్వర్రావుగారు అన్న వెంటనే పాపికొండల మీదున్న పెద్ద బండరాయొకటి సరాసరి దొర్లుకుంటూ వచ్చేసి ధబాల్మంటూ పడింది నా గుండెల మీద.

ఏడుపొకటే తక్కువ నాకు. "ఇప్పుడేం చెయ్యాలండీ?" అన్నాను.

"ఏం చేస్తావో నాకు తెలీదు. తొమ్మిదవ్వొస్తుంది టైము. ఇప్పుడు మొదలెట్టి పన్నెండు గంటల్లోపల ఫినిష్ చెయ్యి సీను," అనేసి నే చెప్తున్నది ఇంకేం వినకుండా వెళ్లిపోయేరు నాగేశ్వర్రావుగారు.

ఇల్లు పడగొట్టే పని రేపొద్దుట మెదలెడతారుగానీ ఇంత రాత్రప్పుడా? ఎవర్నడగనూ... అసిస్టెంటు భాస్కరయ్య దగ్గర షాట్ డివిజను పేపరు తీసుకుని



ముప్పై ముక్కల కింద చింపేసేక, రఘుని పిల్చి నైట్ ఎఫెక్ట్‌తో సోమయాజులుగారూ, శరత్‌బాబూ కారు దిగే షాట్ చెప్పి, పేడ్డూ, పెన్నూ తీసుకుని ఒక మూలకెళ్లి అదే కంటెంట్‌ని చాలా తక్కువ లెంగ్త్ వచ్చేలా సీను రాసుకుని ఆ పన్నెండు గంటలలోపల పూర్తిచేసే ప్రయత్నం చేస్తుంటే ఇంటికెళ్లకుండా మాతోపాటుండి పోయిన నాగేశ్వర్రావుగారు, రఘు షాట్‌కి లైటింగ్ చేస్తుంటే గోడకి మేకు కొట్టించి ఫోటో ఒకటి పెట్టిస్తున్నారు.

చూసిన శరత్‌బాబు, "ఇదేంటీ?" అన్నాడు.

"అవతార్ మెహెర్‌బాబా... కాకినాడలో వుండే మా ఫాదర్ ఏడిద సత్తిరాజు నాయుడుగారు పూజించే దేవుడాయన. మేం కూడా అనుకో. ఆ సెంటిమెంటు కొద్దీ ప్రతి సినిమాలోనూ పెడుతుంటాం," అంటూ ఆయన పక్కకెళ్లిన కాసేపటికి, 'రెడీ," అన్నాడు రఘు.

తక్కువ షాట్స్‌లో వాళ్లిచ్చిన పన్నెండుగంటల లోపలే సీను పూర్తిచేసి బయటికొచ్చేసేను.

❇

సుమన్ షూటింగ్ డేట్స్ తక్కువవడంతో మొన్న మిగిలిపోయిన వెంకటగిరి కోటముందు సీన్లు తియ్యడానికి మళ్లీ వెళ్లేం.

చూడ్డానికొచ్చిన జనాల సందడి మొన్నంత గాదు అందులో సగంకూడా లేదు. ఇదే ముక్క నాగేశ్వర్రావు గారితో అంటే నవ్వేస్తూ, "ఈ ప్రపంచంలో ఏదన్నా అంతేగదా?" అన్నారు.

కోట బయట తియ్యాల్సిన కుకుక్కూ సాంగ్‌లో తియ్యాల్సిన ముఖ్యమైన షాట్‌కోసం చేయించిన రౌండ్ ట్రాలీని పైకి తీసుకెళ్లి బురుజుల మధ్యలో మౌంట్ చేస్తుంటే చూస్తున్న తరణి, "బాగుంది. ఎక్కడ చేయించారు?" అన్నాడు.

"భరణీ స్టూడియో ముందున్న వర్క్ షాపులో," అన్నారు నాగేశ్వర్రావుగారు.

"ఎంతైందీ?"

"ఏడువేల ఐదొందలు."

"చేసిన మనిషి నటరాజన్ కదూ? నాకు తెలుసతను" అంటూ చెక్క మెట్లు దిగెళ్లిపోయేడు.

ఇళయరాజాగారు చేసిన ఆ అద్భుతమైన ఆ ప్రేమగీతంలో షాట్స్ తియ్యడం పూర్తయ్యేటప్పటికి సాయంత్రమయ్యింది.


లాస్ట్ షెడ్యూల్లో సాక్షిస్వామి నడుచుకుంటూ వెళ్లిపోయాడన్న ఇన్సిడెంటు గుర్తుకురావడంతో ఆ బిల్డింగ్ దగ్గర్నుంచి మేం స్టే చేసిన ఆ ఇంటివైపు నడుస్తుంటే ఇందాక షూట్ పూర్తయిన ఆ లవ్ సాంగే గుర్తు కొస్తుంది. దాంతో అక్కడినుంచెక్కడికో దాశరథిగారి గాలీబ్‌గీతాలవేపెళ్లిపోతుంది మనసు.

జ్వాలయే దీపమునకు సర్వస్వమట్లు
ప్రణయమే జీవమున సర్వస్వమయ్యె

ఆ గీతాన్నీ దానికి బాపూగారేసిన అద్భుతమైన బొమ్మనీ గుర్తు చేసుకుంటూ ఆ వెంకటగిరి వీధుల్లో నడుస్తున్నాను. అదేంటో....ఎన్ని దేశాలు కలతిరిగినా ఎప్పటికీ నాకు పల్లెటూళ్లే ఇష్టమన్న విషయం మళ్లీ గుర్తుకొచ్చింది.

❇

దీపపు సెమ్మెతో పొడిచేయడంతో చనిపోయిన



యువరాజాగారి శవం కోటలో పడుంది. అది తెల్సి ఉరుకులూ పరుగులమీదొచ్చి ఆ కోట ముఖద్వారం ముందు నిలబడున్నారు ఆ వెంకటనారాయణపురం జనం... చనిపోయే ముందు తన గురించి చెప్పనని అన్నగారికి ప్రమాణం చేసిన కోకిల ఆ జనం మధ్యలో ఉంది. ఆవెు ఎవరో అనుకున్న ఊరి జనం "తోసేసుకుని ముందు కొచ్చేస్తావేంటీ?..." అంటా వెనక్కి గెంటేస్తుంటే ఏ చప్పుడూ రాని ఏడుపొస్తుందా కోకిలకి.

సీను చాలా బాగా తియ్యాల్సినా ఉన్న తొడ తొక్కిడి వల్ల చుట్టేస్తున్నాననిపిస్తుంది. ఏం చెయ్యాలి మరీ? బడ్జెట్టు. అది లేకుండా నన్నొదిలేస్తే మరెలా తీద్దునో! కావ్యం చేద్దునా? అది చేసే ప్రయత్నంలో పాడుచేద్దునా? ఏమో డ్రామా చెయ్యడంలో చాలా గొప్పోళ్లయిన బాలచందర్, పుట్టణ్ణకణగాళ్, విశ్వనాధ్ లాంటోర్ని తల్చుకుంటా ఏదో చేద్దును మొత్తానికి అనుకున్నాను.

*

రాజమండ్రి షెడ్యూల్. అసలా వూరి పేరు చెప్పినా గోదావరి గురించి మాటాడినా నా మనసెక్కడి కెళ్లిపోద్దో నాకే తెలీదు. ఆ వూళ్లో దిగితేనే ఆత్మీయమైన బంధువుని కలవడానికి దిగినట్టు ఆ తల్లి గోదాట్లో మునిగి కాస్సేపలా వున్నాకనే చెయ్యాల్సిన మిగతా పన్లు.

కొవ్వూరు నించి అరగంట ప్రయాణం చేశాక మనకూడానే వచ్చే ఆ గోదావరి గట్టు కుడిపక్కకి దిగితే పెద్ద రావిచెట్టు నీడలో నీళ్లని తాకుతూ కనిపిస్తుంది రాములోరి గుడి. ఆ చల్లటి వాతావరణంలో ఆ గుడిని చూసిన ఎంతటి నాస్తికుడైనాసరే ఆ రాములోరి భక్తుడై పోతాడనడానికి సాక్ష్యం నేనే. ఆ గోదారితల్లి గట్టు ఎడం పక్కకి తిరిగి చూస్తే పొడుగాటి బజారు వీధి. దాని కెడాపెడా బోల్డు సందులూ, వీధులు. అందంగా ఉండే ఆ గ్రామంలోనే వంశవృక్షం తీసేరు బాపుగారు.

ఆ వూళ్లోనే రాక్షసుడి వేషం గట్టిన రాళ్లపల్లి ఊరు మొత్తం కలతిరిగే సీను షూట్ ఆ వేళ.

ముందు లాంచీల ఓనరు పాదం గంగరాజుగారి పెంకుటిల్లుండే పన్నూరివారి వీధిలోంచి మొదలెట్టి నరసింహస్వామి గుడి ఎదురుగా ఉన్న తోటవారి వీధిలోంచి, షావుకారు మాణిక్యంగారి ఇల్లున్న సింహాద్రి వీధి ఇలా కలతిరుగుతున్నాం. ఆ రాక్షసుడి అవతారం చూసి జడుసుకున్న పిల్లలు బేర్‌బేర్‌మంటా అరుస్తూ చెట్లెక్కేస్తుంటే, ఆడోళ్లు తలుపులేసేసు కుంటున్నారు. రాజమండ్రి నుంచి మా షూటింగ్ దగ్గర కొచ్చిన ఆలీని పిల్లల్నెక్కించుకున్న ఆ సైకిల్ తీసుకు పారిపొమ్మని రివర్స్ షాట్ తీసేం.

ఇలా ఆ వేళంతా ఆ గందరగోళం సీనే.

మర్నాడు పొద్దుట వూళ్లో పెద్దలు కోటలో యువరాజాగారి దగ్గరకెళ్లి నవరాత్రుల సంబరాలకి చందా అడిగే సీను. వాళ్లు  కోట దగ్గరకెళ్లడానికి ముందా వూరి వీధుల్లోంచెళ్తున్న షాట్లు తీస్తున్నాం.

అలా వెళ్తా కరణంగారింటిముందు ఆగారు ఆ వస్తున్న పెద్దలు. అరుగుమీద కూర్చుని అపరాల్లో రాళ్లేరుతున్న ఆ ముసలి కరణంగారి పడుచుపెళ్లాన్ని చూసిన పెద్దల్లో ఒకడు, "కరణంగారిని కొంచెం పిలవండి," అన్న డైలాగు చెప్పడం మరిచిపోయేడు.

ఆ పడుచుపెళ్లాం వేషమేస్తున్న కన్నడం ఆర్టిస్టు విజయ చాముండేశ్వరి అతన్నే చూస్తుంది. ఈలోగా లోపల్నుంచొచ్చిన ఆ కరణంగారి వేషమేసే అనకాపల్లి నాయుడు ఆ ఆడమనిషిని సొంత భార్యలా ఫీలైపోతా ఒకటి చెయ్యబోయి ఇంకొకటి చేస్తున్నాడు.

వాళ్లందర్నీ సవరదీసి ఆ చిన్న సీను పూర్తి చేసేటప్పటికి టైము పట్టేసింది.

ఇక్కడ్నించా షెడ్యూలు జరిగినంత కాలం ఆ ముసలి అనకాపల్లి నాయుడు, రాజమండ్రిలో ఆ విజయచాముండేశ్వరి ఉంటున్న పంచవటి హోటలుకెళ్లి పలకరించి వస్తున్నాడని మల్లికార్జున రావు చెప్పేడు. ఆ మర్నాడు గుమ్మళ్లదొడ్డి కొండ మీదున్న గుడిలో షూటింగ్. సిరిసిరిమువ్వ సినిమాలో 'రా దిగిరా భువినుంచి దివికి దిగిరా' అన్న చంద్ర మోహన్ పాట ఈ కొండమీదే తీసేరంటా చెప్పేడు రఘు.

ఆ వూరెళ్లిన మాకు కరణం సత్యనారాయణ





రావు, అచ్చిరెడ్డి సోమరాజు చాలా సాయం చేస్తుంటే సిరిసిరిమువ్వ నాటి పరిచయంతో చాలా చనువుగా వాళ్లతో మాటాడ్తున్న ఏడిద నాగేశ్వర్రావుగారు, "ఇంకో సీనుంది మళ్లీ వస్తాం," అన్నారు.

పాపం ఆళ్లంతా "అర్ధరాత్రప్పుడొచ్చినా మా ఇళ్ల తలుపులు తెరిచే ఉంటాయి మీకోసం," అంటున్నారు.

*

ఎండకన్నెరగని యువరాణిని ఆ పగటివేషగాడు రాజు జాతరకి తీసుకెళ్లే ఎపిసోడ్. ఈ సినిమాలో చాలా పెద్ద ఎపిసోడ్స్‌లో ఇది రెండోది.

చీకటిరాత్రిలో జరిగే ఈ పెద్ద దృశ్యం గోదావరి ఒడ్డునున్న కొండలమీద అదీ రాత్రిపూట షూట్ చెయ్యాలంటే చాలా సమస్యలు. అసలుకొస్తే దీనికున్న బడ్జెట్టు చాలదు.

నా దగ్గరకొచ్చిన రఘు, "డే ఫర్ నైట్ చేద్దాం వంశీ... సిరిసిరిమువ్వ సినిమాలో 'ఎవరికెవరు ఈ లోకంలో' పాట ఆ ఎఫెక్ట్‌లో తీసిందే. కెమెరాకి ఎన్.డి. సిక్స్ ఫిల్టరేసి పగటిపూట మంచి బ్యాక్‌లైట్ పట్టుకుని ఎక్స్‌పోజర్ కట్ చేస్తే అద్భుతమైన వెన్నెలరాత్రి ఎఫెక్ట్ వస్తుంది. దీన్ని చూసిన జనం ఎంజాయ్ చేస్తారు కూడా," అంటా ఇంకా ఏవో టెక్నికల్ డిటెయిల్స్ చెప్తున్నాడు.

మర్నాటి పొద్దుట్నుంచీ ఆ జాతర కథనం షూట్.

రాత్రంతా దాని గురించి ఆలోచిస్తుంటే విలియమ్ వైలర్ ప్రొడ్యూస్ చేస్తూ డైరెక్ట్ చేసిన క్లాసిక్ రోమన్ హాలిడే సినిమా గుర్తుకొస్తుంది. అసలుకొస్తే ఈ సీన్ రాయడానికి నాకు ఇన్స్‌పిరేషన్ ఆ రోమన్ హాలిడే సినిమా. దాన్ని కాపీకొట్టి ఎన్ని సినిమాలొచ్చాయనీ?

అదేంటో 1953లో వచ్చిన ఆ సినిమా ఇప్పటికీ ఫ్రెష్‌గానే ఉంటుంది నాకు. అందులో యువరాణిగా చేసిన ఆడ్రీ హెప్బర్న్ ఆ తర్వాతింకే సినిమాలో చూసినా ఆ రోమన్ హాలిడేలో ఆ యువరాణిలాగే అనిపిస్తుంది నాకు.

కింగ్‌డమ్‌లోకొచ్చే కూరగాయల వ్యాన్ ఎక్కిన ఆ యువరాణి పారిపోవడం. రాత్రంతా నగరంలో జర్నలిస్ట్ గ్రెగరీపెక్‌తో పాటా యువరాణి సందడి చేస్తా కలతిరిగింది. రాక్షసుడి బొమ్మ నోట్లో చెయ్యిపెట్టిన ఆ గ్రెగరీ పెక్ అరుస్తుంటే తన సొంతమనిషికేదో అయిపోయినట్టు అతన్ని పట్టుకుని వెనక్కి లాగేసుకుంటుంది. చిట్టచివర్లో గ్రెగరీ పెక్ వాళ్ల ఎంపైర్‌కొచ్చినపుడు యువరాణి హోదాలో షేక్‌హాండిచ్చింది.

అద్భుతాలున్న ఆ సినిమా స్క్రిప్టుని డైరెక్ట్ చేయాల్సింది హిచ్‌కాక్ అంట. కారణాలు తెలీవుగానీ దాని ప్రొడ్యూసరైన విలియమ్ వైలరే డైరెక్ట్ చేశాడు చివరికి. మిస్టరీలు తీసే హిచ్‌కాక్, మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ అయిన ఆ హిచ్‌కాక్ ఈ రొమాంటిక్ కామెడీ ఫిల్మ్ తీసుంటే ఎలా ఉండేదో మరి! అనేసి అప్పుడప్పుడూ అనిపిస్తుంటుంది నాకు.

ఆ రాత్రంతా ఆ రోమన్ హాలిడేనే తల్చుకుంటా ఎప్పుడో పడుకున్న నేను తెల్లవారుఝామున లేచి తయారైపోయి షూట్ మొదలెట్టేబోయే ఆ దేవీపట్నం బయల్దేరేను.

జాతరలో రాజుతోపాటు కలతిరుగుతున్న ఆ యువరాణి కోకిల జామకాయలు దొంగతనం చేసే సీన్‌తో మొదలైంది.

ఆ తర్వాత జామకాయల దుకాణమోడికి దొరికిపోతే ఆడు తెగ తరమడం, పడతా లేస్తా ఆ తీర్థంలో గేలాపెత్తుతున్న ఆళ్లిద్దర్నీ రాళ్లపల్లి చూడ్డం, వాళ్ల కోట కిటికీ అద్దాలకెన్ని రంగులున్నాయో అన్ని రంగుల మట్టిగాజులు ఆ గాజుల మల్లారం దగ్గర వేయించుకోవడం... ఇలా రెండ్రోజులపాటా షూట్.

ఆ తర్వాత దీనికి లింకైన సీన్ల షూటింగే గుమ్మళ్ల దొడ్డి కొండమీద.

దేవుడి దర్శనం కోసం నిలబడున్న భక్తుల వరుసలో ఒక ముసిలోడి వెనకాల నిలబడున్న కోకిల చెయ్యి తగిలిందతనికి.

దాంతో గిరుక్కున వెనక్కి తిరిగినా ముసిలోడు, “మీద మీద పడిపోతున్నావ్ గుడి మీ తాతగారిదను కుంటున్నావా?” అంటా అరుస్తుంటే అమాయకంగా చూస్తుంది.

ఆమె వెనకాలున్న రాజు, “నిజంగా మీ తాత గారిదే అని ఆడికేం తెల్సు?” అంటుంటే అమాయకంగా నవ్వుతుంది తప్ప ఇంకేం మాటాడ్డంలేదు.

మూలపెట్టున్న ఊరేగింపు పల్లకీ ముందు కూర్చున్న ఈళ్లిద్దరూ గుళ్లో పూజారిచ్చిన ప్రసాదం ఆ కొబ్బరికాయచిప్ప కొట్టుకు తింటా వుంటే ఆ పక్క నించెళ్తున్న ఊళ్లో పెద్దలు, “ప్రతీ ఏడూ ఈ జాతరప్పుడు రాజుగారి కోటలోంచెవరో ఒకరొచ్చేవారు. అదేంటో ఈసారి ఆళ్లెవరూ రాలేదు,” అంటా అక్కడే ఉన్న ఆ యువరాణిని పసిగట్టలేకపోయేరు. చాలా డిటెయిల్డ్‌గా తియ్యాల్సినీ సీను పరిస్థితులలాగేర్పడ్డం వల్ల గబగబా లాగించేయాల్సొచ్చింది.

ఆ తర్వాతరోజునించీ ‘కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి’ అంటా ఈ జాతరలో కలతిరిగిన రాజు, కోకిలా ఆ గోదారి వెన్నెల్లో పాడుకునే పాట. ఈ పాటని నిజంగా కిన్నెరసాని వాగు దగ్గర తీద్దామని చాలా అనిపించిందిగానీ, ఆ వాగు మా రాజమండ్రి క్యాంప్‌కి చాలా దూరంగా ఎక్కడో కొత్తగూడెం దగ్గరుంది. ఎక్కడున్నా గోదావరి గోదావరే గదా అని సర్దేసుకుని షూట్ మొదలెట్టేసేం. ఇది కూడా రఘుకి పేరు తెచ్చిపెట్టే డే ఫర్ నైట్ సాంగే.

రాజుని చంపమంటా యువరాజు చందర్ పురమాయించిన మనుషులు రాజుని తరుముతుంటే వాళ్లనించి తప్పించుకున్న రాజు కదుల్తున్న కూనవరం లాంచీ ఎక్కే షాట్.

పరుగెట్టుకొచ్చిన రాజు వేషమేసే ఆ సుమన్ కొంచెముంటే ఆ లాంచీలో దూకేసును. కానీ, నీళ్లలో నిలకడగా వుండని ఆ లాంచీ కొంచెం జరిగేటప్పటికి ఆ లాంచీ పక్కబల్ల మొసం, ఆ సుమన్ కాలుకి తగిలేసింది. దాంతో పెద్దగా అరుస్తా పడిపోయినతని కాలు విరిగిపోయింది.

సుమన్ని మద్రాసు పంపించేశాక అతనులేని కొన్ని సీన్స్ షూటింగ్ జరిగినియ్యి. వీటితో ఈ రాజమండ్రీ షెడ్యూలైపోయింది.

*

హాస్పిటల్నుంచి బయటికొచ్చేడు సుమన్. కానీ క్లైమాక్స్‌కి అతని డేట్స్ దొరకడం చాలా కష్టమైపోతుంది. వాటిని సంపాయించడంకోసం చాలా అవస్థలు పడ్తున్నారు నాగేశ్వర్రావుగారు.

సత్యారెడ్డిగారి డాకూ సినిమాకిచ్చిన డేట్స్‌లోంచి కొన్ని మాకు దొరికేటప్పటికి పల్లవరం కొండమీద క్లైమాక్స్ ప్లాన్ చేసేం.

ఎత్తైన ఆ కొండమీద చాలానిద్రమాత్రలు మింగేసి కాసేపట్లో చనిపోబోయే స్థితిలో వున్న సితార చాలా హెవీగా నాట్యం చేస్తున్న క్లైమాక్స్.

అప్పుడే తలకి ఆపరేషన్ చేసిన రాజుని డాక్టర్ సాయంతో నడిపించుకుంటా ఆ కొండ ఎక్కిస్తున్నారు.

ఇప్పుడే ఆపరేషన్ చేసిన మనిషినలా కొండెక్కించడం చూస్తే ప్రేక్షకులు నవ్వేస్తా కేకలేస్తారేమో! మొన్న రిలీజైన మంచుపల్లకీ క్లైమాక్స్‌లో ‘గీతా’ అంటా చిరంజీవి అరుస్తా ఏడ్చినప్పుడు కూడా ఇలాగేగదా అల్లరి చేశారని ఓ పక్కనించి మనసులో సలుపుతున్నా షూటింగ్ జరుగుతూంది.

*

ఒకో సీన్‌కీ చాలా ఎక్కువ షాట్స్ తియ్యడం వల్ల విక్రమ్ స్టూడియోలో మొదలైన ఎడిటింగ్ చాలా స్లోగా జరుగుతుంది.

ఆవేళ మధ్యాహ్నం ఇంకా ఎన్నాళ్లు చేస్తారంటా వచ్చిన ఏడిద నాగేశ్వర్రావుగారికి షాట్స్ ఎక్కువున్న సంగతి చెప్పాడా ఎడిటర్ అనిల్.

పాటల ఎడిటింగ్ పక్కన పెట్టేసి ఎడిట్ చేసిన సీన్సన్నీ ఒక ఆర్డరేసేకా నాగేశ్వర్రావుగారికి చెప్పేం.

ఎగ్మూర్ మ్యూజియం ముందున్న సుజాత థియేటర్లో డబ్బింగ్ మొదలైంది.



ఆ కొత్త హీరోయిన్ భానుప్రియ డబ్బింగ్ చెప్ప లేదని తెల్సి డబ్బింగ్ జానకిగారి చెల్లెలైన లక్ష్మితో చెప్పించడం మొదలెట్టేను. హీరో సుమన్‌కి డబ్బింగు యంగ్ ఆర్టిస్ట్ సాయికుమార్. మిగతా క్యారెక్టర్లకి ఎవరి కాళ్లు చెప్పుకుంటా పోతున్నారు.

ఆవేళ సాయంత్రం చెప్పడానికి ఆర్టిస్టులెవరూ లేకపోవడంతో సౌండ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ దగ్గర కొచ్చిన నేను, "ఏం చేద్దాం?" అన్నాను.

"సినిమాలో జనం అరుపులూ, కేకలూ ఉన్నాయి గదా వంశీ?" అన్నాడు లక్ష్మి.

"అవి చెప్పడానికి బిట్ ఆర్టిస్టులు కావాలిగదా?" అన్నాను.

నవ్వేసిన లక్ష్మీనారాయణ, "అక్కర్లేదు చూడు ఎలా రికార్డ్ చేస్తానో," అంటూ ఎగ్మూర్ మ్యూజియం రోడ్డు పక్కనే నాలుగో ఫ్లోర్లో ఉన్న ఆ థియేటర్ కిటికీ లోంచి ఎక్సెల్లార్ కేబుల్ ఫిక్స్ చేసిన ఏ.కే.జి మైక్‌ని నెమ్మదిగా రోడ్డువేపొదిలి కేబుల్ ఈ చివరి ఎక్సెల్లార్‌ని రికార్డర్‌కి కనెక్ట్ చేసి ఆన్ చేసేడు.

అంతే. ఆ ఎగ్మూర్ రోడ్డుమీది జనాలు చేస్తున్న రొదంతా లోపల స్పీకర్లలో క్లియర్‌గా వినిపిస్తుందిక్కడ. రికార్డ్ చేస్తున్నాడు లక్ష్మి.

ఇలా గమ్మత్తులు చాలా చేస్తా డబ్బింగ్ ఫినిష్ చేసిన సితార సిన్మా తాలుకు సింకర్నైజేషనూ, ట్రిమ్మింగూ చేస్తుంటే వచ్చిన నాగేశ్వర్రావుగారు, "ఫుల్ పిక్చరెప్పుడు చూడొచ్చూ?"అన్నారు.

"పాటలింకా ఎడిటింగ్ అవ్వలేదు. అవన్నీ చేసేసి రీల్స్‌లో జాయిన్ చెయ్యడానికో వారం పడ్తుంది," అన్నాడు ఎడిటర్.

"పాటలు లేకుండా ఎప్పుడు చూడొచ్చూ?" అని నాగేశ్వర్రావుగారడిగితే, "ఎప్పుడన్నా చూడొచ్చు సార్," అన్నాడు.

ఆ సాయంత్రం ఆరుగంటలకి చూడ్డానికి టి.నగర్ వాల్మీకి స్ట్రీట్‌లో ఉన్న సురేష్‌మహల్ బుక్‌చేస్తే ఏడిద నాగేశ్వర్రావుగారి ఫ్యామిలీతో పాటు యూనిట్లో పనిచేసిన జనమంతా వచ్చేశాక ప్రొజక్షను మొదలైంది.

కామెడీ లేదు. పాటలు లేవు. ఎప్పుడన్నా డైలాగు లొస్తున్నాయిగానీ చాలావరకూ సైలెన్స్... చూస్తున్న జనానికి చాలా ఇబ్బందిగా ఉంది. ఎవరికీ నచ్చక పోడంతో చాలా బోరు ఫీలైపోతున్నారు చూడ్డానికి.

సినిమా అంతా అయ్యేటప్పటికి రాత్రి తొమ్మి దైంది.

ఏవన్నా చెపుతారేమో అని థియేటర్లోంచొచ్చిన నాగేశ్వర్రావుగారికెదురెళ్తే సిగరెట్ అంటించినాయన ఏం మాటాడకుండా కారెక్కేటప్పటికి బయల్దేరిందది.

వాళ్లింట్లో అన్నా చెపుతారని వెళ్లి భయంకరమైన చప్పుడొస్తున్న ఆ ఇనప గేటులాగి లోపలికెళ్తున్న నాకు భార్య జయలక్ష్మిగారితో మాటాడ్తున్నారా నాగేశ్వర్రావు గారు.

"ఐతే సినిమా నీక్కూడా నచ్చలేదుకదా జయా?"

"నాకే కాదు మనింట్లో ఎవ్వరికీ నచ్చలేదు. మన పనిపిల్ల సావిత్రయితే అమ్మగారూ ఇంటికెళ్లిపోదామా అంటా ఆరుసార్లడిగింది."

గ్లాసులో పెద్ద పెగ్ పోసేసుకున్న నాగేశ్వర్రావు గారు-"నాకు ముందునించీ డౌటే ఆ కుర్రోడిమీద. అందుకే ఆపేసేను. ఇంతలో మన బాబ్జీ వచ్చి ఊరంతా చెప్పేసుకున్న తర్వాత అతని జీవితం ఏమవుద్ది అంటా గొడవ చేస్తే మరి చెయ్యడానికొప్పు కున్నాను."

"తప్పు చేసేడు మన బాబ్జీ."

"రేపీ సినిమాని మనంగానీ రిలీజ్ చేస్తే శంకరా భరణంతో మనకొచ్చిన పేరు మొత్తం మట్టిగొట్టుకు పోతుంది," అంటున్న ఆ ఏడిద నాగేశ్వర్రావుగారి గొంతు ఖంగుమంటా వినిపిస్తూంది బయటికి.

ఐపోలేదింకా

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613




* మృణాళిని

# సెకెండ్ ఛాన్స్

అమెరికాలో రెస్టారెంట్లకు వెళ్లడం నాకు సరదా.

తిండి మాటేమోగానీ, అక్కడ వెయిటర్ల చిరునవ్వులు, ఓపిగ్గా సమాధానాలు చెప్పే పద్ధతి, మనల్ని సొంత కుటుంబసభ్యుల్లా పలకరించే విధానం నాకు బాగా నచ్చుతాయి.

నేనా మాట అంటే రాధ నవ్వింది.





***మృణాళిని కాకినాడలో జన్మించినా, తల్లిదండ్రులది రాయలసీమ. వీరి మొదటి కథ నిర్ణయం వనిత మాసపత్రికలో అచ్చయ్యింది. రచయితగా, విద్యావేత్తగా, కాలమిస్ట్‌గా, టీవీ రేడియో ఛానళ్లలో ప్రయోక్తగా, వివిధ రూపాల్లో తెలుగు పాఠకులకు, ప్రేక్షకులకు పరిచితురాలు. కోమలి గాంధారం కథాసంపుటి ప్రచురించారు. పలు విమర్శ గ్రంథాలు, జీవితచరిత్రలు, 14 అనువాద గ్రంథాలతో కలిపి 28 పుస్తకాలు ప్రచురించారు. తెలుగు విశ్వవిద్యాలయంలో తులనాత్మక అధ్యయన శాఖాధ్యక్షులుగా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం కాలిఫోర్నియాలోని సిలికానాంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాదెమి, న్యూఢిల్లీ వారు ప్రచురిస్తున్న 'అర్ధశతాబ్దంలో అమెరికా తెలుగుకథ - 1964-2014' పుస్తకానికి సహ సంపాదకులు.***

"నిజమే. పైగా ఇక్కడ కొన్ని రూల్సుంటాయి. లోపలికి వెళ్లగానే ఖాళీగా ఉంది కదాని మనం వెళ్లి కూర్చోకూడదు. రిసెప్షన్‌లో నించుని ఎంతమందిమో చెప్పాక వాళ్లే మనల్ని టేబిల్ దగ్గరకు తీసుకెళ్తారు..." రాధ మాట పూర్తి కాకుండానే ఒక వెయిటర్ వచ్చాడు. రాధను చూసి పలకరింపుగా నవ్వాడు. తను కూడ నవ్వి, 'టూ' అంది. మేము అతనితో టేబిల్ దగ్గరకు వెళ్లేలోగా గోడకు అంటించిన ఎన్నో కాయితాలని చూశాను. వాటి మీద ఏవో సూక్తుల్లాంటివి పెన్నుతో రాసి వున్నాయి. కనీసం మూడు పోస్టర్ల మీద, 'వన్ మోర్ ఛాన్స్,' అని వుంది. ఈలోగా మా టేబిల్ దగ్గరికి వచ్చాం. కూర్చోగానే రాధ,

"ఏమైంది ఆంటీ. వింతగా చూస్తున్నావ్?" అంది తను.

ఆ కేఫ్ చుట్టూ చూసి అడిగాను.

"ఇక్కడికి తరచూ వస్తూంటావా? మీ దేశంలో ఎప్పుడూ తెలిసిన వాళ్లల్లే పలకరిస్తూంటారనుకో. కానీ వేరే వెయిటర్లు కూడ నిన్ను గుర్తు పట్టినట్టు కనిపిస్తున్నారు?" అడిగాను.

అవునన్నట్టు తలవూపింది.

"ఇది నాకూ సంకేత్‌కు ఇష్టమైన అడ్డా... మమ్మల్ని అందరూ గుర్తుపడతారు," అంది.

"ఎందుకు? తిండి అంత బాగుంటుందా?" అడిగాను.

రాధ తల అడ్డంగా తిప్పి అంది.

"రుచి గురించి కాదు ఆంటీ... ఐమీన్ పిన్నీ... రుచులు కూడ బాగుంటాయనుకో... అదికాక... వీళ్లంటే మాకిష్టం," అంది.

నేను డెట్రాయిట్‌కి వచ్చి రెండురోజులైంది. ముందు ఇక్కడి వాతావరణానికి అలవాటు పడ్డాక బయటకు వెళ్దాంలే అంటే రాధ ఒప్పుకోలేదు.

"నువ్వుండే వారంరోజుల్లో ఇంకా రెస్టు తీసుకుంటూంటే అయినట్టే ఉంది," అంటూ ఆరోజు ఆర్ట్ గాలరీకి తీసుకువెళ్లింది.

నాకవి ఇష్టమని తనకూ తెలుసు. మైనస్ ఏడు డిగ్రీల్లో ఇంట్లోంచి కారు ఎక్కేవరకూ వణికినా, ఆర్ట్ గాలరీకి వెళ్లాక ఆ చలిని కూడ మరిచిపోయాను. పికాసో, రెంబ్రాంట్, ఫ్రిడా, వాన్ గో, వెడ్డింగ్ డాన్స్... ముఖ్యంగా డిగో రివేరా 'మ్యూరల్' ఇవన్నీ చూస్తోంటే నాలుగు గంటలు ఎంత త్వరగా గడిచిపోయాయో. అక్కడి కాంటీన్‌లోనే కపూచినో తాగి ఏమీ తినబుద్ధి కావడం లేదన్నాను. పొద్దున్నే ఇంట్లో మూడు దోశెలు లాగించాం మరి.

ఇంకా కాస్సేపు డౌన్ టౌన్ చూపించాక, ఆన్ ఆర్బర్‌లో ఒక రెస్టారెంట్‌కి వెళ్దామంది. డెట్రాయిట్‌లో హోటళ్లు లేనట్టు అక్కడిదాకా ఎందుకూ అని విసుక్కున్నాను.

"మిషిగన్‌కి ఎవరు వచ్చినా ఆ రెస్టారెంట్‌లో తినాల్సిందే. అది నా రూలు," అంటూ లాక్కెళ్లింది.

ఫోర్డ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న పిల్ల నా కోసమని రెండు రోజులు సెలవు పెట్టుకుని తిరుగుతూంటే, నేను తన మాట కాదనలేక ఎక్కడికి తీసుకెళ్తే అక్కడికి వస్తానని చెప్పేసాను. అలా ఇక్కడ తేలాం.

నేను ఇంతకుముందు కూడా అమెరికాకు వచ్చినా ఎప్పుడూ నా కూతురున్న కాలిఫోర్నియాలోనే అన్ని రోజులూ గడిపేసేదాన్ని. అమ్మమ్మ డ్యూటీ కదామరి. వేరే చోట్లు చూసే పరిస్థితే లేదు. ఇప్పుడిక డ్యూటీలు అయిపోయాయి. పిల్లలకు నా అవసరం లేదు. అలాగే పెద్దలకు కూడా... అమ్మాయి, అల్లుడు ప్రేమగానే ఉంటారు కానీ... నేను ఎక్కువ రోజులుండకపోయినా బాధపడరని నాకూ అర్థమైంది. అమ్మాయికి వారంరోజులు యూరప్‌లో కాన్ఫరెన్స్ ఉంది కనక రమ్మని అడిగింది. అందుకే నన్ను ఎప్పటినుంచో రమ్మంటున్న నా కజిన్ కూతురు రాధ దగ్గరికి ముందుగా వచ్చాను. ఇక్కడి నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకి వెళ్లి అమ్మాయి తిరిగి రాగానే అక్కడి నుంచే భారతదేశానికి వెళ్లాలని రిటర్న్ టికెట్ బుక్ చేసుకున్నాను.

"ఇంతకూ వీళ్లంటే నీకు ఎందుకిష్టం?" అడిగాను.

రాధ అప్పటిదాకా ఇంగ్లీషులోనే మాట్లాడుతోంది. తనకు మొదట్నుంచీ తెలుగులో మాట్లాడ్డం సమస్యే. నాలుగు పదాలు తెలుగులో అంటే, తెలీకుండానే ఇంగ్లీషులోకి వెళ్లిపోతుంది. ఇక పదిహేనేళ్ల నుంచీ అమెరికాలో స్థిరపడ్డాక చెప్పన వసరం లేదు. బెంగాలీ కుర్రాడిని కట్టుకోవడం మరో సాకు తెలుగు మరచి పోడానికి.

ఇప్పుడు హఠాత్తుగా తెలుగులోకి మారిపోయింది. కూడబలుక్కున్నట్టుగా అన్నా, సరిగ్గానే చెప్పింది.

"వీళ్లంతా నేరచరిత్ర ఉన్నవాళ్లు పిన్నీ."

నేను ఉలిక్కిపడ్డాను. తను 'నేరచరిత్ర' లాంటి పెద్ద పదం వాడినందుకే కాదు. అలాంటి వాళ్ల హోటల్‌కి నన్నెందుకు తీసుకువచ్చిందని.

"దీన్ని పెట్టిన అబ్బాయి... ఉష్... వెంటనే చూడకు... అక్కడ కుడివేపు నించుని ఒక ఆఫ్రికన్ అమెరికన్ అమ్మాయితో మాట్లాడుతున్నాడే, అతను ఇదివరకు డ్రగ్స్ అమ్మేవాడు. మొదలెట్టిన కొద్దిరోజుల్లోనే అరెస్టయ్యాడు. జైలు ముగించుకుని వచ్చాక కొన్ని రోజులు ఎవరూ ఉద్యోగం ఇవ్వలేదు. ఇక్కడ ఇంతకుముందు మరో అతని రెస్టారెంట్ ఉండేది. అతనికి ఇతని గతం తెలిసే అమ్మాడో, తెలీక అమ్మాడో నాకు తెలీదు. కానీ మొత్తానికి ఇతనికి అమ్మేశాడు..."

నేను ఆశ్చర్యపోయాను.


"తెలిస్తే ఎందుకు అమ్ముతాడే... తెలీదు కనకే అమ్మివుంటాడు," అన్నాను.

రాధ అడ్డంగా తల తిప్పింది. "అంత కొట్టిపారేయకు పిన్నీ... అతను ఏం చేసేవాడో ఈ హోటల్‌కి వచ్చే మాలాంటి కస్టమర్లందరికీ దాదాపుగా తెలుసు. అలాంటప్పుడు అమ్మిన వాడికి తెలీకుండా ఉంటుందా."

"అందరికీ నీలాగే కాస్తంత పిచ్చిలా ఉంది," అన్నాను చిరాగ్గా.

రాధ నవ్వింది.

"మనకు సర్వ్ చేశాడు చూడు. అతను దొంగ. షాపుల అద్దాలు పగలగొట్టి అందినంత ఎత్తుకుపోయేవాడు."



నేను కెవ్వుమన్నంత పనిచేశాను.

"నన్ను ఎక్కడికి తీసుకువచ్చావే తల్లీ," అన్నాను.

ఇద్దరం లోగొంతుకతోనే మాట్లాడుతున్నా నా గాభరా దానికి అర్థమవుతూనే ఉంది.

"ఇతనేకాదు, ఈ రెస్టారెంట్‌లో పనిచేస్తున్న వాళ్లలో మూడొంతుల మంది పాత నేరస్థులు. జైలు శిక్షలు ఆరునెల్ల నుంచి ఆరేళ్ల వరకూ అనుభవించిన వాళ్లే..''

ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ, చిరునవ్వు చెక్కుచెదరకుండా, ఎక్కడా ఆలస్యం చేయకుండా, ఒక్కొక్కళ్లూ పదేసి టేబిళ్లకు సర్వ్ చేస్తున్న విధానం చూస్తూంటే ఎంత ముచ్చటగా ఉందో. వీళ్లంతా జైలు పక్షులా! నాకు ఎంతో రుచిగా ఉన్న నూడుల్స్ గొంతు నుంచి దిగడంలేదు. ఇన్ని నేరాలు చేసినవారి పట్ల ఈ పిల్లకు అంత ప్రేమేమిటీ... ఎవరు తన ఇంటికి వచ్చినా ఇక్కడికి తీసుకురావాలన్న నియమం ఏమిటీ... ఇంత దయ... నాకెక్కడో మనసు కలుక్కుమంది. గతంలోకి వెళ్లబోతున్న మనసును అదుపు చేసుకున్నాను.

రాధ చెప్తోంది.

"మారియో... అదే... ఈ హోటల్ పెట్టిన వాడు... తనకు జీవితంలో రెండో ఛాన్స్ దొరకడం చాలా అపురూపంగా భావించాడట. అందుకే తనలాంటి వాళ్లను వెదికి పట్టుకుని మరీ ఉపాధి ఇచ్చాడు... ఎంత గొప్ప విషయం కదా... జీవితంలో పొరబాట్లు అందరం చేస్తాం. అందరికీ శిక్ష కూడ పడదు. కానీ వీళ్లందరూ శిక్షలు అనుభవించిన వాళ్లే. అలాంటి వాళ్లకి సెకండ్ ఛాన్స్ ఇవ్వాలనుకోవడం న్యాయం కదూ... అందుకే నాకు వీళ్లందరంటే అంత గౌరవం... ఎంత చక్కగా జీవితాన్ని దిద్దుకున్నారో...''

నేను మాట్లాడలేదు. అందుకేనా 'వన్ మోర్ ఛాన్స్' అని అన్ని పోస్టర్లు అంటించారు! అలా మరో అవకాశం ఇవ్వడం న్యాయమా? అదేనా రాధ ఇందాకట్నుంచీ చెప్తోంది... మనసులో కలత మరింతగా పెరిగింది..


...ఇంకాస్సేపు అక్కడా ఇక్కడా నన్ను తిప్పి, టార్గెట్‌కూ, ట్రేడర్ జోన్స్‌కూ తీసుకువెళ్లి అవసరమైన వన్నీ కొనుక్కుని ఇంటికి వచ్చాం.

రాత్రి పడుకున్నానన్నమాటేగానీ నిద్ర రావడం లేదు. చిన్నప్పటి నుంచీ ఎంతో కలిగిన కుటుంబంలో అల్లారు ముద్దుగా పెరిగి, అమెరికాలో చదువుకోవాలన్న కోరిక తీర్చుకుని, తనకిష్టమైన అబ్బాయిని పెళ్లి చేసుకుని, జీవితమంతా వడ్డించిన విస్తరిలా బతుకుతున్న రాధ ఇలాంటి వాళ్ల గురించి అంత సానుభూతి ఎలా చూపగలిగింది? ఆ అమ్మాయిలో ఆ సంస్కారం ఎలా వచ్చింది? భారీగా టిప్పులిచ్చింది కూడానూ, ఈ దేశంలో సర్వర్‌లకు టిప్పులు ఇవ్వడం అనివార్యమంటూ... వాళ్లకు హోటల్ ఇచ్చే జీతం తక్కువట. అందుకే భారీగా టిప్ ఇవ్వాలని కంకణం కట్టుకున్నారు తనూ, తన భర్తా... అసలు, మొదట్నుంచీ దొంగబుద్ధి ఉన్న వీళ్లు తను ఇచ్చిన డబ్బుల్ని దుర్వినియోగం చెయ్యరన్న భరోసా ఏమిటి ఈ పిల్లకు? తప్పు చేసిన మనుషుల్లో కూడా మంచి ఉంటుందని ఎంత ధీమా తనకు! ఎలా నమ్ముతోంది వీళ్లని!

ఉదయం హోటల్ గురించి విన్నప్పటి నుంచీ నాకు మనసులో ఏవేవో జ్ఞాపకాలు... మనసంతా వికలంగానూ ఉంది. ఆనందంగానూ ఉంది. రెండిటికీ కారణం స్పష్టంగా తెలీడం లేదు.

రాత్రి కల... ఉంగరాల జుట్టూ, 10వ యేటే షార్ట్ సైట్‌తో వచ్చిన కళ్లద్దాలు... ఎప్పుడూ నలిగిన దుస్తుల్లోనే ఉన్నా, పొగరుగా, అందంగా ఉన్న ముఖవర్ఛస్సూ... అందరితో తెంపరిగా మాట్లాడినా, తనను చూడగానే మార్దవంగా మారిపోయే కంఠ స్వరం... ఆ ఆకృతి... ఎలాగో రాత్రి ముగిసింది.

పొద్దున్నే లేవగానే మళ్లీ అదే ఆకృతి... నా 13వ యేట, ఇంటి నుంచి వెళ్లిపోయిన 16 ఏళ్ల అన్నయ్య ముఖం. అన్నయ్యంటే ప్రాణం పెట్టే అమ్మ ఆరోజు నుంచీ ఎప్పటికీ మామూలు మనిషి కాలేదు. ఇరవై యేళ్ల తర్వాత మద్రాసులో ఏదో బాంకులో పని




చేస్తున్నాడని ఎవరి ద్వారానో తెలిసింది. అమ్మ నన్ను వెళ్లి వాణ్ణి తీసుకురమ్మని ఎన్నిసార్లు అడిగిందో... నేను వెళ్లలేదు. వాడు గనక ఈ ఇంటికి వస్తే నేను మళ్లీ ఆ ఇంటి గడప తొక్కనని అమ్మకు చెప్పేశాను. ఇంటి బాధ్యతలు, అమ్మానాన్నల ప్రేమ అన్నీ వదిలేసుకుని తన జీవితం తను చూసుకుని వెళ్లిపోయినవాడు; ఆడ పిల్లనైనా నేనే ఇద్దరినీ వార్ధక్యంలో చూసుకోవలసిన పరిస్థితి కల్పించిన వాడు... వాణ్ణి మళ్లీ చూడడం నావల్ల కాదని చెప్పేశాను. అమ్మ ఏమనగలదు? నామీద ఆధారపడి బతుకుతోందాయె.

మరి కొన్నేళ్లకు తనే మా ఆచూకీ తెలుసుకున్నట్టున్నాడు.

నా ఆఫీసుకు ఓసారి ఫోన్ చేశాడు.

"శారదా... నేను పెద్ద తప్పే చేశాను. సమర్థించుకోను. కానీ మిమ్మల్ని తలచుకోని రోజు లేదు. తిరిగి రావడానికి నామోషీ. ఏం గొప్ప సాధించానని రావాలి అనుకున్నాను. కానీ ఇటీవల అనిపిస్తోంది. సొంత ఇంటికి రావడానికి ఏ గొప్పలూ సాధించనవసరం లేదుకదా అని... ఒకసారి వచ్చి అమ్మను చూస్తానే... కనీసం క్షమాపణ చెప్పుకోడానికైనా ఒక్క అవకాశం ఇవ్వవే... నాన్న ఎలాగూ పోయారు..."

ఓ పావుగంట కష్టపడి, ఈ నాలుగు వాక్యాలూ ఎలాగో అన్నాడు. వాడికి నేను సమాధానం కూడ చెప్పలేదు. ఫోన్ పెట్టేశాను.

ఇన్నేళ్లుగా తను నాకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయలేదు. నాన్న అన్నయ్యను చూడకుండానే పోయారు. అన్నయ్య ఆచూకీ దొరికిన విషయం నాన్నకు నేను చెప్పలేదు. అమ్మను చెప్పొద్దని శాసించాను కూడా... అమ్మ నాతోనే ఉంటుంది. పైకి చెప్పదు కానీ మనసులో నామీద కోపం, అసంతృప్తి ఉన్నాయని తెలుసు. ఇప్పుడు అన్నయ్య వయసెంత వుంటుంది? 68 నాకు 65 కదా...

"ఏం పిన్నీ... అలా వున్నావు? ఆ హోటల్ కుర్రాళ్లు కల్లోకి వచ్చి నీ ఇల్లు దోచుకుపోయారా ఏంటి?" అంది నవ్వుతూ రాధ.

నేనూ నవ్వాను, "కల్లోకి వచ్చిన మాట నిజమే... కానీ దోచుకోడానికి కాదు. కళ్లు తెరిపించడానికి," అన్నాను. రాధ అర్థం కానట్టు చూసింది.

ఏం చెప్పను  రాధకి. నందగోపాల్ అనే వేలు విడిచిన మామయ్య ఒకడు తనకున్నట్టు కూడ తెలీదు పాపం. అమాయకత్వంతోనో, దుందుడుకుతనంతోనో, తోటి మిత్రుల ప్రభావం వల్లో... లేక అంత కంటే పెద్ద కారణం... చీటికీ మాటికీ తనని తిట్టి, కొట్టిన నాన్న పట్ల ఏహ్యాభావంతోనో... ఎందుకో... అలా వెళ్లిపోయాడు. ఎలా బతికాడో, ఎన్నెన్ని పనులు చేశాడో, ఏం చదువుకున్నాడో కూడ తెలీదు. అతను ఏ పరిస్థితుల్లో ఆ అపరాధం చేసి వుంటాడో నేను ఏనాడూ ఆలోచించలేదు... నా మనసులో కలత క్రమ క్రమంగా తగ్గుతోంది... దాని స్థానంలో ఉద్వేగం, ఆనందం...

ఎపుడెపుడు చెన్నైలో ఉన్న అన్నయ్యకు ఫోన్ చేద్దామా అని తహతహ. ఇప్పుడు ఇండియాలో రాత్రి 10 దాటి వుంటుంది. ఇప్పుడు చెయ్యనా? అమ్మ పడుకుని వుంటుంది. అన్నయ్యకు చెయ్యనా? తను కూడ పడుకున్నాడేమో... ఇంతకూ అమ్మకు ముందు చెయ్యనా? అన్నయ్యకా...

ఇండియాలో తెల్లారే వరకూ ఆగగలనా?...

ఈమాట అంతర్జాల పత్రిక
*ఏప్రిల్ 2020*

# ముకుంద రామారావు కవితలు

## సత్యం ఒక్కటే

మాలవీధికి
శివాలయానికీ
అదే నేల
మలినాల్ని కడగటానికి
ఆచారంగా శుభ్రపరచటానికి
అదే నీరు
స్వీయ జ్ఞానికి
కులాలన్నీ ఒకటే
ఆరు మార్గాలున్నా
ముక్తిమార్గం ఒకటే
ఓ స్వామీ, కూడల సంగమదేవా
నిన్ను తెలుసుకున్నవానికి
సత్యం ఒకటే

## నన్ను పోరాటం చేసి గెలవనివ్వు

యోధుడు యుద్ధం నుండి పారిపోతే
వాని ప్రభువు అవమానాన్ని భరించాలి
శరీరం మనస్సు ఆత్మలో వంచన లేకుండా
నన్ను పోరాటం చేసి గెలవనివ్వు
ఓ కూడల సంగమదేవా

## నేనొక భ్రమరాన్ని

నీ నామామృతంతో నా వాక్కు నిండిపోయింది
నా కళ్లు నీ రూపంతో నిండిపోయాయి
నా మనస్సు నీ ఆలోచనలతో నిండిపోయింది
నా చెవులు నీ ఖ్యాతితో నిండిపోయాయి
నా స్వామీ, కూడల సంగమదేవా
నీలో కరిగిపోతూ
నీ పాదపద్మాల వద్ద నేనొక భ్రమరాన్ని

*'అదే కాంతి' నుంచి అనువాద కవితలు*



**ముకుందరామారావు యల్లపు సౌత్ ఆఫ్రికా మూలాలున్న తెలుగు కుటుంబానికి చెందినవారు. పశ్చిమ బెంగాల్‌లో పుట్టి పెరిగి, అక్కడే చదువుకున్నారు. ఎనిమిది కవితాసంపుటాలు ప్రచురించారు. వీరి కవితలు హిందీ, బెంగాలి, ఉర్దూ, కన్నడ భాషల్లోకి అనువాదమయ్యాయి. నోబుల్ బహుమతి గ్రహీతల కవితలు, ప్రపంచ కవితలు, భారతీయ కవితలు, తెలుగులోకి అనువాదం చేశారు. ఇటీవలే 'అదే కాంతి' పేరుతో భక్తి కవిత్వాన్ని అనువాదం చేసి ప్రచురించారు.**



శ్రీ అట్లూరి & జలపతి

# 2022... 'మూడు'లోకి వచ్చిన వ్యాపారం!

కరోనా కష్టాలు తీరిపోయాయి. తెలుగు సినిమా వ్యాపారం కూడా పుంజుకొంది. కరోనాకి ముందు మొదలైన సినిమాలు ఎట్టకేలకు కరోనా మూడోదశ ముగిసిన తర్వాత విడుదలయి విజయాలు చూశాయి. గతేడాది చివర్లో వచ్చిన అఖండ, పుష్ప సినిమాలతోనే తెలుగు సినిమా వ్యాపారం గాడిలో పడింది. అఖండ వసూళ్ల వాన కురిపించింది. పుష్ప హిందీ మార్కెట్‌లో మరో తెలుగు సినిమాకి ద్వారాలు తెరిచింది. ప్రేక్షకులు థియేటర్ల వైపు వచ్చేందుకు సంసిద్ధంగానే ఉన్నారని ఆ రెండు సినిమాలు నిరూపించాయి. 2022 త్రైమాసికం ముగిసేసరికి పరిస్థితి మరింత గొప్పగా మారింది. మళ్లీ థియేటర్లన్నీ హౌజ్‌ఫుల్ బోర్డులతో దర్శనమివ్వడం మొదలుపెట్టాయి.

జనవరి నెల చాలా నిరాశాజనకంగా మొదలైంది. కానీ, ఫిబ్రవరి నుంచి కాసుల చప్పుడు వినిపించడం




మొదలైంది. మొదటి మూడు నెలల వ్యవధిని చూసుకుంటే తెలుగు సినిమా వ్యాపారం చాలా బాగా సాగుతోంది. కొన్ని సినిమాలు వసూళ్లపరంగా కొత్త రికార్డులు కూడా నెలకొల్పాయి.

2022 మొదటి మూడునెలల్లో విడుదలైన చిత్రాలు... వాటి ఫలితాలపై సంక్షిప్తంగా ఒక చూపు వేద్దాం.

### జనవరిలో ఒకటే విజయం

*ఇందువదన, ఆశ ఎన్‌కౌంటర్, అతిథి దేవోభవ, 1945, వేయి శుభములు కలుగునీకు, బంగార్రాజు, సూపర్ మచ్చి, రౌడీ బాయ్స్, హీరో ఉనికి, వధు కట్నం, గుడ్‌లక్ సఖి* వంటి సినిమాలొచ్చాయి మొదటి నెలలో. అయితే, జనవరి నెలలో కేవలం నాగార్జున, నాగచైతన్య నటించిన *బంగార్రాజు* తప్ప మరోటి వసూళ్లు రాబట్టుకోలేదు. ఇది కూడా కేవలం ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జిల్లాల్లో మాత్రమే బాగా ఆడింది. మొదటి నెల గొప్పగా ఆశలు రేపలేదు.

### ఫిబ్రవరి నుంచి ఊపు

ఫిబ్రవరిలో చాలా చిత్రాలు వచ్చాయి. అందులో ప్రముఖంగా చెప్పుకోవాల్సినవి... *ఖిలాడి, డీజే టిల్లు, సన్నాఫ్ ఇండియా, వర్జిన్ స్టోరీ, భీమ్లానాయక్* వంటి సినిమాలున్నాయి. రవితేజ నటించిన *ఖిలాడి* భారీ అంచనాల మధ్య విడుదలయింది. కానీ, అంచనాలను అందుకోలేకపోయింది. ఇటీవల కాలంలో

ఎక్కువ నష్టాలు చూసిన చిత్రాల్లో ఖిలాడి ఒకటి. మోహన్‌బాబు ఏకపాత్రాభినయం తరహా సినిమా చేశారు. అదే సన్నాఫ్ ఇండియా. మొదటి ఆటకే బోర్డు తిప్పేశారు. ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ కొడుకు హీరోగా నటించిన వర్జిన్ స్టోరీ కూడా ఆకట్టుకోలేదు.

వరుస అపజయాలతో తెలుగు చిత్రసీమ బెంబే లెత్తిపోయింది. అలాంటి సమయంలో వచ్చి బాక్సా ఫీస్‌కి ఊపు తెచ్చిన చిత్రం... భీమ్లానాయక్. ఈ సినిమాతో తెలుగు సినిమా థియేటర్ల వ్యాపారం పుంజుకొంది.

## మాంచిగా మారిన మూడో నెల

*ఆడవాళ్లు మీకు జోహార్లు, సెబాస్టియన్ PC 524, రాధేశ్యామ్, స్టాండప్ రాహుల్, ఆర్ ఆర్ ఆర్...* ఇలా సాగింది మార్చి నెల. నిజానికి మార్చి నెల తెలుగు సినిమా వ్యాపారం కొత్తపుంతలు తొక్కు తుందని భావించారు చాలామంది. ఎందుకంటే, ప్రభాస్ నటించిన చిత్రం, రాజమౌళి తీసిన చిత్రం రెండు వారాల గ్యాప్‌లోనే విడుదల కావడంతో ఆశలు పెట్టుకున్నారు. కానీ ప్రభాస్ అందరికీ షాక్ ఇచ్చారు.

ప్రభాస్ హీరోగా నాలుగేళ్లపాటు రూపొందిన రాధేశ్యామ్ దారుణ పరాజయం పాలైంది. ప్రేమకథా చిత్రంగా రూపొందిన రాధేశ్యామ్ కొన్నవాళ్లకి పీడకల మిగిల్చింది. వర్ధమాన దర్శకుడు రాధాకృష్ణకుమార్ తీసిన ఈ లవ్ స్టోరీలో కథనమే సమస్య. నిద్రలేమితో బాధపడేవారికి కూడా నిద్రవచ్చేలా తీశారు దర్శకుడు.






కథాబలం లేకుండా కేవలం భారీతనంతో నెట్టుకొద్దా మనుకుంటే ఏమవుతుందో ఈ సినిమాని చూస్తే అర్థమవుతుంది. దేశమంతా క్రేజున్న హీరో, కుర్రకారుకి ఇష్టమైన కథానాయిక పూజ హెగ్డే ఉన్నా కూడా సినిమా నిలబడలేదంటే సినిమా పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

రాధేశ్యామ్ తెలుగులోనే కాదు తమిళం, హిందీ, మలయాళ భాషల్లో కూడా దారుణ పరాజయం పాలైంది. తెలుగులో కన్నా హిందీలో ప్రభాస్‌కి ఎక్కువ మార్కెట్ ఉందని చెప్తారు. కానీ, ఈ సినిమా హిందీలో కూడా 20 కోట్ల రూపాయల వసూళ్లు అందుకోలేదు. అమెరికాలో కేవలం 2 మిలియన్లు రాబట్టింది.

ఇక మార్చిలోనే విడుదలైన మరో ప్రధాన చిత్రం... ఆడవాళ్లు మీకు జోహార్లు. శర్వానంద్, రష్మిక మందన్న జంటగా నటించిన ఈ చిత్రం విడుదలకు ముందు చాలా ఆశలు రేపింది. యువత మెచ్చే అందాలభామ రష్మిక హీరోయిన్ కావడం ఈ సినిమా పై అంచనాలకు కారణం. అలాగే, దర్శకుడు కిశోర్ తిరుమల ఇంతకుముందు తీసిన చిత్రాల మినిమమ్‌గా బాగుండడం వంటి అంశాలు కూడా తోడయ్యాయి. కానీ, ఇవేవి ఈ సినిమా వసూళ్లకు కలిసి రాలేదు.

యువ హీరో కిరణ్ అబ్బవరం ఎటువంటి అండ లేకుండా పేరు తెచ్చుకున్నాడు. దాంతో, ఆయన మూడో చిత్రం సెబాస్టియన్ *PC 524* కూడా ఆడు తుందని అందరూ భావించారు. ఇది ఘోరంగా పరా




జయం పాలైంది. రాజ్‌తరుణ్ ఎప్పటిలాగే స్టాండప్ రాహుల్‌తో కూడా నిలబడలేదు. ఇలా మార్చి నెల అంతా నిరాశపర్చిన వేళ రాజమౌళి తీసిన భారీ చిత్రం వచ్చింది. అదే ఆర్ ఆర్ ఆర్. రాజమౌళి మరోసారి కలెక్షన్ల సునామి చూపించారు.

మొత్తమ్మీద, ఇక ఈ మూడు నెలల్లో నాలుగు సినిమాలు బాగా డబ్బులను తెచ్చాయి. అవి ఏవంటే...

### ఆర్ ఆర్ ఆర్... 1000 కోట్లు

పాత రికార్డులను తొక్కుకుంటూ పోవాలె అనేది రాజమౌళి సిద్ధాంతం. ఎప్పటికప్పుడు కొత్త రికార్డులకు మార్గం వేసుకుంటూ వెళ్తారు రాజమౌళి. మగధీర సమయంలో అదే జరిగింది. బాహుబలి చిత్రాల ప్పుడూ అంతే. కానీ, ఆర్ ఆర్ ఆర్ విడుదలకు ముందు అనేక అనుమానాలు. కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో ఈ సినిమాని కొన్నవారు గట్టెక్కుతారా అనే సందేహాలెన్నో. రాజమౌళి కూడా భయపడిన మాట వాస్తవమే. అందుకే, తెలంగాణాలో అధిక టికెట్ ధరలకు ప్రత్యేక జీవో తెప్పించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా టికెట్ ధరలు పెరిగేంతవరకు సినిమాని విడుదల చెయ్యలేదు.

ఐతే, విడుదల తర్వాత ఈ సినిమా అందరి అంచనాలను మించిపోయింది. మొదటిరోజే తెలంగాణాలో 20 కోట్లపైగా షేర్, అమెరికాలో 5 మిలియన్ల డాలర్లతో కనీవినీ ఎరుగని రికార్డులు వచ్చాయి. హిందీలో డల్‌గా మొదలై ఇప్పుడు పెద్ద హిట్‌గా నిలిచింది. మొత్తమ్మీద, రాజమౌళి నుంచి మరో 1000 కోట్ల రూపాయల బొమ్మ వచ్చింది.

ఆర్ ఆర్ ఆర్ సినిమా ఇప్పటికే తెలంగాణాలో 100 కోట్ల రూపాయల వసూళ్లు అందుకుంది అని ట్రేడ్ పండితుల మాట. తెలంగాణ/నైజాంలో 100 కోట్ల షేర్ అందుకున్న మొదటి చిత్రం ఇదే కావడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో కూడా భారీ మొత్తాలకు కొన్న డిస్ట్రిబ్యూటర్లు అందరూ దాదాపుగా లాభాలు చూసే అవకాశం కనిపిస్తోంది. అమెరికాలో ఏకంగా 13 మిలియన్ల డాలర్ల వసూళ్లు అందుకొంది.

అమెరికాలో అత్యధిక వసూళ్లు అందుకున్న భారతీయ చిత్రాల్లో ఆర్ ఆర్ ఆర్‌ది రెండో స్థానం. మొదటిది *బాహుబలి 2*కి చెందుతుంది. అమెరికాలో అయినా, ఆంధ్రాలో అయినా, తెలంగాణాలో అయినా తెలుగేతర రాష్ట్రాల్లో అయినా రాజమౌళి బాక్సాఫీస్ కింగ్ అని మరోసారి రుజువు అయింది.

ఆర్ ఆర్ ఆర్‌లో హీరోలుగా నటించిన ఎన్టీఆర్, రామ్‌చరణ్ కూడా తమ పాపులారిటీని పెంచుకున్నారు. ముఖ్యంగా హిందీ మార్కెట్ వారికి కొత్తగా జత కలిసింది. ఈ ఏడాది ఆర్ ఆర్ ఆర్ రికార్డులు బద్దలు కొట్టే మరో చిత్రం వస్తుందా అనేది సందేహమే. ఏ విధంగా చూసిన 2022 మొదటి త్రైమాసికంలోనే అతి పెద్ద విజయాన్ని చూసింది తెలుగు చిత్రసీమ.

### భీమ్లానాయక్... కలెక్షన్‌ల నాయక్

పవన్‌కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్... ఒక మలయాళ చిత్రానికి రీమేక్. ఓటిటి వేదికపై బాగా ప్రజాదరణ పొందిన మలయాళ చిత్రమది. అయినప్పటికీ, పవన్‌కళ్యాణ్ స్టార్‌డమ్, ఆయనకున్న క్రేజ్‌కి నిదర్శనంగా వచ్చాయి ఈ సినిమాకి ఓపెనింగ్స్. ఈ సినిమా విడుదల సమయంలో ఆంధ్రప్రదేశ్ లో అనేక అవాంతరాలు. తక్కువ టికెట్ ధరలు, అదనపు షోలకు అనుమతి నిరాకరణ, రాజకీయ ఒత్తిళ్ల నడుమ విడుదలైంది. అయినా, సంచలన ఓపెనింగ్ అందుకొంది.

భీమ్లా నాయక్‌లో పవన్‌కళ్యాణ్, రానా ఇద్దరూ పోటీపడి నటించారు. ఇది ఇద్దరి హీరోల కథ. వర్ధమాన దర్శకుడు సాగర్‌చంద్ర దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ రాసిన సంభాషణలు ప్రధాన ఆకర్షణ.

ఐతే, ఈ సినిమా ఆంధ్రాలో కొన్నవారికి కొంత మేరకు నష్టాలనే మిగిల్చింది. దానికి కారణం టికెట్ ధరలు తక్కువగా ఉండడమే. అమెరికాలో 2.4 మిలియన్ డాలర్లతో తెలుగు సినిమాల ఓవర్ సీస్ బాక్సాఫీస్‌కి కూడా ఊపు తెచ్చింది.

### డీజే... సౌండ్ అదుర్స్

డీజే...సౌండ్ అదుర్స్

పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు డీజే టిల్లు బాక్సాఫీస్ వద్ద చేసిన సౌండ్ మార్మోగింది. పెద్ద అంచనాలు లేకుండా విడుదలై మంచి విజయం సాధించింది డీజే టిల్లు. మనతో అట్లుంటది అంటూ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేసిన నటవిన్యాసం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. నిర్మాతకు భారీ లాభాలు తెచ్చి పెట్టింది. విడుదల చేసినవారికి పెట్టిన దానికి రెట్టింపు వసూళ్లు తెచ్చింది.

డీజే టిల్లు... ఒక క్రైమ్ రొమాంటిక్ కామెడీ. హీరో సిద్ధూ నటనతోపాటు స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడా రాశారు. ఒకవిధంగా చెప్పాలంటే సినిమా అంతా అతని ప్రతిభా ప్రదర్శనే. రెండో భాగం కాస్త బాగుంటే








ఇది మరో జాతిరత్నాలు అయ్యేది. ఐతే, పెట్టిన బడ్జెట్‌కి, వచ్చిన వసూళ్ల లెక్కతీస్తే... ఇది కూడా బ్లాక్ బస్టర్.

ఈ సినిమాతో సిద్ధూ కెరీర్ పూర్తిగా స్థిరపపడి పోయింది. నేహా శెట్టికి తొలి విజయం దక్కినట్లైంది. త్వరలోనే దీనికి సీక్వెల్ కూడా రానుంది.

### *బంగార్రాజు... సంక్రాంతి పుంజు*

సాధారణంగా సంక్రాంతికి ఒకటి, రెండు భారీ విజయాలు దక్కుతాయి చిత్రసీమకు. కానీ, 2022 సంక్రాంతికి ఒక్క పెద్ద సినిమా విడుదల కాలేదు. కరోనా అనిశ్చితి, ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ టికెట్ రేట్ల కారణంగా అన్ని పెద్ద సినిమాలు వాయిదా పడ్డాయి. ఆ టైమ్‌లో వచ్చిన ఏకైక పెద్ద చిత్రం... *బంగార్రాజు*. నాగార్జున, నాగచైతన్య కలిసి నటించిన చిత్రం. పైగా, భారీ విజయం సాధించిన సోగ్గాడే చిన్నినాయనకి సీక్వెల్. దాంతో, ఈ సినిమా విజయం సాధిస్తుందని అందరూ ముందే ఫిక్స్ అయ్యారు.

అంచనాలకు తగ్గేట్లే, సంక్రాంతి పండుగ వేళ ప్రేక్షకులకు ఇదే ఏకైక చాయిస్ అయింది. 2022లో విజయపు బోణీ *బంగార్రాజు*దే.

సోగ్గాడే చిన్నినాయనలా భారీ బ్లాక్‌బస్టర్ కాదు కానీ ఈ ఏడాది థియేటర్ల వద్దకు జనాలని రప్పించి, కొన్నవారికి లాభాలు తెచ్చిన చిత్రాల్లో ఇదొకటి. ❁




Razberry's
Making Moments Memorable
YOUR DAY ... YOUR VISION
Weddings • Sweet 16
Social Events • Corporate Events
834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net
\Razberrys.Banquet.center

www.digitaltimes.co

## What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner PREMIER | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# WE ARE LOOKING

## for FRANCHISEE PARTNERS

CURIE LEARNING

*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**